# తొలి అక్షరం

తెలుగు దిన పత్రిక

చైర్మన్ & చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 01 సంచిక - 300 పేజీలు - 6 శుక్రవారం 20 సెప్టెంబర్ 2024



## విలేకరులు కావలెను

**తొలి అక్షరం తెలుగు దిన పత్రిక**

వినూత్నంగా వెలువడుతూ, విశేష ప్రజాధరణ పొందుతున్న తొలి అక్షరం తెలుగు దినపత్రికకు తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల వ్యాప్తంగా అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలలో విలేకరులు కావలెను.ఆసక్తి గల అభ్యర్థులు తమ బయోడేటాను tholiaksharam@gmail.comకి మెయిల్ చేయగలరు. సీనియర్లకు పాధ్రాన్యం, కొత్తవారికి కూడా అవకాశం,నియామకాలు జరుగుతున్నాయి వెంటనే సంప్రదించండి.


## స్కిల్ వర్సిటీ నిర్వహణకు
# వంద కోట్లు



**● కార్పస్‌ఫండ్ ఏర్పాటుకు ముందుకు రావాలి ● బోర్డుతో సమీక్షలో సీఎం రేవంత్ రెడ్డి**

**తొలి అక్షరం/హైదరాబాద్,సెప్టెంబర్19:** తెలంగాణ యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ నిర్వహణకు ప్రభుత్వం తరఫున రూ.100కోట్లు కేటాయిస్తామని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. యూనివర్సిటీ పూర్తిస్థాయి నిర్వహణకు కార్పస్‌ఫండ్ ఏర్పాటుకు ముందుకు రావాలని సీఎం కోరారు. సచివాలయంలో తెలంగాణ యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ బోర్డుతో సీఎం రేవంత్ రెడ్డి సమావేశమయ్యారు. సమావేశంలో మంత్రి శ్రీధర్ బాబు, యూనివర్సిటీ బోర్డు ఛైర్మన్ ఆనంద్ మహీంద్ర, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారితోపాటు వివిధ రంగాల పారిశ్రామిక వేత్తలు ఉన్నతాధికారులు హాజరయ్యారు. యూనివర్సిటీ నిర్వహ ణకు ఎవరికి తోచింది వారు వివిధ రూపాలలో సహకారం అందించాలని సీఎం కోరారు. ఈ ఏడాది నుంచే స్కిల్ యూనివర్సిటీలో ప్రారంభించే పలు కోర్సులతోపాటు కీలక అంశాలను అధికారులు పారిశ్రామిక వేత్తలకు వివరించారు. తెలంగాణ నుంచి నైపుణ్యం కలిగిన యువతను ప్రపంచానికి అందించాలన్న సీఎం ఆలోచన గొప్పదని ఆనంద్ మహీంద్రా కొనియాడారు. మంచి విజన్ ఉన్న నాయకుడు సీఎం రేవంత్ రెడ్డి అంటూ ప్రశంసించారు. అందుకే యూనివర్సిటీ బోర్డు ఛైర్మన్‌గా ఉండాలని ఆయన కోరగానే అంగీకరించినట్టు ఆనంద్ మహీంద్రా తెలిపారు.




## 21న సీఎంగా
## అతీశీ ప్రమాణస్వీకారం

**తొలి అక్షరం/ఢిలీ, సెప్టెంబర్ 19:** ఢిల్లీ నూతన ముఖ్యమంత్రిగా ఆతిశీ ప్రమాణస్వీకారానికి ముహూర్తం ఖరారైంది. ఈ నెల 21న ఆమె సీఎంగా ప్రమాణస్వీకారం చేయనున్నారు. ఆతిశీతో పాటు మంత్రులు కూడా అదే రోజు ప్రమాణం చేస్తారని ఆప్ తెలిపింది.కాగా మంగళవారం అరవింద్ కేజ్రీవాల్ సీఎం పదవికి రాజీనామా చేశారు. తదుపరి ముఖ్యమంత్రిగా ఆతిశీని ప్రకటించారు.

## కాంగ్రెస్-ఎన్సీ మేనిఫెస్టో చూసి
# పాక్ సంబరాలు

**- ఆర్టికల్ 370పై తేల్చేసిన మోడీ**



**తొలి అక్షరం/జమ్మూకాశ్మీర్, సెప్టెంబర్ 19:** జమ్మూకాశ్మీర్‌లో పాకిస్థాన్ అజెండాను ఎట్టి పరిస్థిల్లోనూ అమలు కానివ్వబోమన్నారు ప్రధాని నరేంద్ర మోడీ. గురువారం రెండో విడత ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రధాని మోడీ మాట్లాడుతూ.. జమ్మూకాశ్మీర్ ఎన్నికలకు కాంగ్రెస్-నేషనల్ కాన్ఫరెన్స్ పార్టీల మేనిఫెస్టో చూసి పాకిస్థాన్ సంబరాలు చేసుకుటోందని అన్నారు.ప్రజాస్వామ్యంపై జమ్మూకాశ్మీర్ యువతకు విశ్వాసం ఏర్పడిందని, వారి ఓటు మార్పు తేగలదని భావిస్తున్నట్లు ప్రధాని నరేంద్ర మోడీ అన్నారు. జమ్మూకాశ్మీర్‌కు రాష్ట్రహోదా పునరుద్ధరిస్తామన్న హామీని బీజేపీ నిలబెట్టుకుంటుందన్నారు. జమ్మూకాశ్మీర్ యువత నిస్సహాయ స్థితిలో లేదన్నారు. మోడీ ప్రభుత్వంలో వారంతా సాధికారత సాధిస్తున్నట్లు తెలిపారు. ఇక్కడి యువతకు భారీగా ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు జమ్మూకాశ్మీర్ బీజేపీ భారీ ప్రకటనలు చేయటం సంతోషంగా ఉందన్నారు. నైపుణ్యాభివృద్ధిలో, ఉద్యోగాల కల్పనలో అవకతవకలకు తావులేకుండా బీజేపీ చూస్తుందని ప్రధాని మోడీ హామీ ఇచ్చారు. శ్రీనగర్‌లో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ప్రధాని.. కాంగ్రెస్ సహా ప్రతిపక్షాలపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. కాంగ్రెస్, నేషనల్ కాన్ఫరెన్స్, పీడీపీలు అనే మూడు పార్టీలు తమ సొంత ప్రయోజనాల కోసం

వివరాలు 2లో

## ప్రజాభవన్ ముట్టడిని
# అడ్డుకున్న పోలీసులు

- రైతులను ఎక్కడిక్కడే అరెస్ట్ చేసి తరలింపు
- ప్రభుత్వతీరును దుయ్యబట్టిన హరీష్ రావు




## మిషన్ భగీరథలో
# భారీ అవినీతి

**● 53 శాతం ఇండ్లకు మంచినీరు ఇవ్వలేదు**

**వాస్తవాలు ప్రజలకు తెలియజేసి ప్రతి ఇంటికి మంచినీరు ఇస్తాం : రెవెన్యూ, హౌసింగ్, సమాచార, పౌర సంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**



**తొలి అక్షరం/హైదరాబాద్, సెప్టెంబర్ 19:** గత ప్రభుత్వం ఎంతో గొప్పగా ప్రచారం చేసుకున్న మిషన్ భగీరథలో భారీ అవినీతి, అక్రమాలు జరిగాయని, 46 వేల కోట్ల రూపాయల ఈ ప్రాజెక్టులో 15 వేల నుండి 20 వేల కోట్ల రూపాయల అవినీతి జరిగిందని రెవెన్యూ, హౌసింగ్, సమాచార, పౌర సంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆరోపించారు.తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే మిషన్ భగీరథపై సర్వే నిర్వహించగా 53 శాతం ఇండ్లకు మంచినీరు అందడం లేదని భయంకరమైన విషయాలు వెలుగు చూసాయని వెల్లడించారు.గురువారం నాడు వరంగల్ జిల్లా నర్సంపేటలో ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహా, దేవాదాయ శాఖ మంత్రి శ్రీమతి కొండా సురేఖ తో కలిసి ప్రభుత్వ మెడికల్ కాలేజీని ప్రాంభించారు.

వివరాలు 2లో

## ఎన్నికల కమిషనర్‌గా
# కుముదిని బాధ్యతలు







## రాహుల్ వదిలిన బాణాన్ని నేను




## ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల నిర్మాణం

## వచ్చే నెల 2 నుంచే దసరా సెలవులు?

**తొలి అక్షరం/హైదరాబాద్,సెప్టెంబర్19:** తెలంగాణలో బోనాల పండుగ తర్వాత అదే రేంజ్ లో బతుకమ్మ పండుగ జరుపుకుంటారు. తాజాగా దసరా పండుగ సమీపిస్తు న్న నేపథ్యంలో తెలంగాణ లోని విద్యాసంస్థలకు అక్టోబర్ 2, నుంచి అక్టోబర్ 14 వరకు సెలవులు రానున్నాయి. అక్టోబర్ 2 నుంచి మొత్తం 13 రోజులు పాఠశాలలకు ప్రభుత్వం సెలవులు ప్రకటిం చింది. 15న పాఠశాలలు పునః ప్రాంరభం కానున్నాయి. అక్టోబ ర్ 2వ తేదీ గాంధీ జయంతితో సెలవులు మొదలు కానున్నాయి. ఆ తర్వాత నుంచి బతు కమ్మ, దసరా సెలవులు ఉంటా యని విద్యాశాఖ అధికారులు తెలిపారు. కొన్ని ప్రైవేట్ పాఠశాలలు అక్టోబర్ 1నుంచి సెలవులు ఇస్తున్నట్టు ఇప్ప టికే ప్రకటించాయి. మళ్లీ అక్టోబర్ 15వ పునః ప్రారంభం ఉంటుందని విద్యార్థుల తల్లిదండ్రులకు సమాచారం కూడా అందినట్లు తెలుస్తోంది.

## కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్ అరెస్ట్




**తొలి అక్షరం/హైదరాబాద్,సెప్టెంబర్19:** గత మూడు రోజులుగా అజ్ఞాతంలో ఉన్న డాన్స్ మాస్టర్ జానీ ని హైదరా బాద్ ఎస్ఓటీ, పోలీసులు బెంగళూరులో గురువారం రోజున ఉదయం అదుపులోకి తీసుకున్నారు.ఓ మహిళా డాన్సర్‌పై లైంగిక వేధింపులకు పాల్పడి పరారీలో ఉన్న ప్రముఖ కొరియోగ్రాఫర్ జానీ ఈ మేరకు ఆయనను హైదరాబాద్‌కు తీసుకొచ్చేందుకు ఏర్పాట్లు చేసారు. కేసు నమోదైన నాటి నుంచి జానీ మాస్టర్ నెల్లూరుకు పారిపోయాడని, హైదరాబా ద్ నగరంలోనే ఓ స్నేహితు డి ఇంట్లో తలదాచుకుంటు న్నట్లుగా మీడియాలో వార్తలు వచ్చాయి. అయితే ఆయనను వెతికేందుకు మొత్తం నాలుగు బృందాలు రంగంలోకి దిగాయి. అలాంటి వార్తలకు చెక్ పెడుతూ గురువారంరోజున సైబరాబాద్ పోలీసులు జానీ మాస్టర్‌ను బెంగళూరులో అదుపులోకి తీసుకున్నారు. కాగా, ఇప్పటికే ఇలాంటి ఆరోపణలతోనే ఆయన గతంలో 6 నెలల పాటు జైలు జీవితం కూడా గడిపినట్లుగా తెలుస్తోంది.

## దసరాకు రైతు భరోసా డబ్బులు

**తొలి అక్షరం/హైదరాబాద్,సెప్టెంబర్19:** తెలంగాణ రాష్ట్ర రైతులకు అదిరిపోయే శుభవార్త అందింది. దసరా లోపు రైతు భరోసా నిధులు రిలీజ్ చేసేందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం సన్నాహాలు.. చేస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఈనెల 20వ తేదీన రాష్ట్ర కేబినెట్ సమావేశం ఉంది. ఈ సమావేశంలో రైతు భరోసా నిధుల పైన ఓ కీలక నిర్ణయం తీసుకోనుంది రేవంత్ రెడ్డి ఎన్నికల హామీల్లో భాగంగా ఇచ్చిన రైతు భరోసా నిధులను రిలీజ్ చేసేందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం సిద్ధమైనట్లు తెలుస్తో ంది. ఎకరానికి 15వేల రూపాయల చొప్పున ఏడాది మొత్తంలో రైతుల ఖాతాలో జమ చేస్తామని కాంగ్రెస్ ఎన్నికల ప్రచారంలో చెప్పింది. ఆ డబ్బులను దసరా లోపు వెయ్యాలని అనుకుం టుంది. ప్రస్తుత లెక్కల ప్రకారం 1.53 కోట్ల ఎకరాలకు 11475 కోట్లు ఖర్చు అవుతుందని రేవంత్ రెడ్డి ప్రభుత్వం అంచనా వేసింది. ఇక తెలంగాణ కేబినెట్ సమావేశంలో ఈ డబ్బులు రిపీట్ చేసేందుకు రంగం సిద్ధం చేసినట్లు సమాచారం.

## దానం వ్యాఖ్యలపై మహిళా మోర్చా ఆగ్రహం

**తొలి అక్షరం/హైదరాబాద్,సెప్టెంబర్19:** ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్‌పై భాజపా మహిళా మోర్చా నేతలు రాష్ట్ర మహిళా కమిషన్ ఛైర్మన్‌కు ఫిర్యాదు చేశారు. బాలీవుడ్ నటి కంగనపై దానం అనుచిత వ్యాఖ్యలు చేశారని కమిషన్ ఛైర్మన్ శారదను కలిసి వివరించారు. దానంపై చర్యలు తీసుకోవాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు.మరో వైపు దానం వ్యాఖ్యలను భారాస వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఖండించారు. సినీనటి కంగనాపై దానం దిగజారేలా మాట్లాడటం సరికాదన్నారు. సోనియా గాంధీపై అస్సాం సీఎం అసభ్యంగా మాట్లాడితే కేసీఆర్ ఖండించారని గుర్తు చేశారు. రాహుల్ గాంధీ కాంగ్రెస్‌లో ఉన్నత ప్రమాణాలు నెలకొల్పాలని సూచించారు.

## హైడ్రాకు చట్టబద్ధత కల్పించాలి: ఈటెల

**తొలి అక్షరం/జనగామ,సెప్టెంబర్19:** హైడ్రాకు ఎలాంటి చట్టబద్ధత లేదని ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేబినెట్‌లో చర్చించి హైడ్రాకు చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు. జనగామలో గురువారం ఈటల రాజేందర్ పర్యటించారు. ఈ సందర్భంగా ఈటల రాజేందర్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వంలో కుమ్ములాటలు భయటపడకుండా హైడ్రా పేరుతో డైవర్షన్ చేస్తున్నారని విమర్శలు చేశారు. పేదల భూములు రేవంత్ జాగీర్ కాదని హెచ్చరించారు. చెరువులు, వాగుల రక్షణకు భూసేకరణ చేయాలని ఈటల రాజేందర్ డిమాండ్ చేశారు.



# ప్రజాభవన్ ముట్టడిని అడ్డుకున్న పోలీసులు

**- రైతులను ఎక్కడిక్కడే అరెస్ట్ చేసి తరలింపు**

**- ప్రభుత్వతీరును దుయ్యబట్టిన హరీష్ రావు**

**తొలి అక్షరం/హైదరాబాద్,సెప్టెంబర్19:** రుణమాఫీ కోరుతూ పలువురు రైతులు ప్రజాభవన్ ముట్టడికి చేసిన యత్నాన్ని పోలీసులు అడ్డుకున్నారు. ఎక్కడిక్కడ వారిని అరెస్ట్ చేశారు. జిల్లాల నుంచి కొందరు వచ్చేందుకు ప్రయత్నించగా వారిని కూడా అరెస్ట్ చేసి తరలించారు. అయితే దీనిని బిఆర్ఎస్ ఖండించింది.రుణమాఫీ కాలేదన్న ఆవేదనతో రైతులందరూ సంఘటితమై ఛలో ప్రజా భవన్‌కు పిలుపునిస్తే కాంగ్రెస్ ప్రభుత్వానికి వణుకుపుట్టిందని సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు ధ్వజమెత్తారు. రాష్ట్రవ్యాప్తంగా రైతులను, రైతు సంఘాల నాయకులను ఎక్కడిక్కడ పోలీసు స్టేషన్లలో నిర్బంధిస్తూ వారిపై కక్ష తీర్చుకుంటున్నదని మండిపడ్డారు. రుణమాఫీ కోసం పోరుబాట



పట్టిన రైతన్నలను అరెస్టులు చేయడం దుర్మార్గమైన చర్య. బీఆర్ఎస్ పార్టీ పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నాం. అరెస్టులు చేసిన రైతులను తక్షణమే బేషరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నామని హరీశ్‌రావు పేర్కొన్నారు. మాది ఆంక్షలు లేని ప్రభుత్వం, కంచెలు లేని ప్రభుత్వం, ప్రజా పాలన అంటూ డబ్బా కొట్టుకునే రేవంత్ రెడ్డి ఇదేంది..? ప్రజా భవన్ చుట్టూ ఎందుకు ఇన్ని బారికేడ్లు..? ఎందుకు ఇన్ని ఆంక్షలు..? ప్రజాభవన్‌కు రైతులు తరలివస్తున్నారంటే సీఎంకు ఎందుకు అంత భయం..? అని హరీశ్‌రావు ప్రశ్నించారు. రాజకీయ పార్టీల ప్రమేయం లేకుండా మొదలైన రైతుల ఉద్యమాన్ని ఎదుర్కోవడం అంటే.. రాజకీయంగా వెకిలి మకిలి, చిల్లర వ్యాఖ్యలు చేసినంత సులువు కాదని హరీశ్‌రావు పేర్కొన్నారు. రుణమాఫీ ఏమైందని నిలదీసేందుకు వస్తున్న రైతులకు ఏమని సమాధానం చెబుతావు..? రేవంత్ రెడ్డి.. రైతులందరికి 2 లక్షల రుణమాఫీ చేస్తానని చెప్పి, మాట తప్పావు. ఇప్పుడది నీకు, నీ ప్రభుత్వానికి ఉరితాడు కాబోతున్నది. రుణమాఫీ చేసి తీరేదాకా, నిన్ను బీఆర్ఎస్ పార్టీ వదిలిపెట్టదు, తెలంగాణ రైతాంగం వదిలిపెట్టదు. రైతు ఏడ్చిన రాజ్యం.. ఎద్దు ఏడ్చిన వ్యవసాయం.. చరిత్రలో ఏనాడూ బాగుపడలేదు అని హరీశ్‌రావు గుర్తు చేశారు.

# మిషన్ భగీరథలో భారీ అవినీతి

(మొదటి పేజీ తరువాయి)

ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ మిషన్ భగీరథ కార్యక్రమాన్ని ప్రజలకోసం చేసినట్టుగా లేదని, వారి జేబులు నింపుకోవడానికి చేసినట్టుగా ఉందని విమర్శించారు.వాస్తవాలను ప్రజలకు తెలియజేసి ప్రతి గ్రామంలో ప్రతి ఇంటికి మంచినీరు అందిస్తామని ప్రకటించారు. గత పదేండ్లలో ఎన్నడూ లేని విధంగా వ్యవసాయానికి బడ్జెట్ లో రూ.72 వేల కోట్లు కేటాయించిన ఘనత ఈ ప్రభుత్వానిది. 27 రోజుల్లో 23 లక్షల మందికి రూ. 18 వేల కోట్ల రైతు రుణాలను రద్దు చేశామని సాంకేతిక కారణాలతో కొంతమంది రైతులకు రుణమాఫీ ప్రయోజనం అందలేదని వీలైనంత త్వరలో వాటిని పరిష్కరించి ఇచ్చిన మాట ప్రకారం అర్హులైన ప్రతి రైతన్నకు రుణమాఫీ చేస్తామని, అన్న మాట ప్రకారం 31 వేల కోట్ల రూపాయలకి ఇంకా కావాలంటే రెండు మూడు వందల కోట్లు ఎక్కువైనా పర్వాలేదు అర్హులైన ప్రతి రైతన్నకి ఈ ప్రభుత్వం చిత్తశుద్ధితో రెండు లక్షల రూపాయలు వరకు రుణమాఫీ చేసి తీరుతుంది.అర్హులైన ప్రతి ఒక్కరికీ హెల్త్ కార్డులు, రేషన్ కార్డులు వేరు వేరుగా అందించబోతున్నామని ప్రకటించారు. మరి కొద్ది రోజుల్లో ఇందిరమ్మ ఇండ్లకు ముగ్గు వేయబోతున్నామని ప్రకటించారు. ఈ ప్రభుత్వం విద్యా వైద్య రంగాలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని వెల్లడించారు.ప్రాజెక్టుల పేరుతో మిషన్ భగీరథ పేరుతో వేల కోట్ల రూపాయలను కాజేసిన గత ప్రభుత్వ పెద్దలు తమ తప్పులు కప్పి పుచ్చుకోవడానికి ప్రతి దానిని రాద్ధాంతం చేయడం అలవాటు చేసుకున్నారని దుయ్యబట్టారు. వారి పాలనలో అవినీతి అక్రమాలు జరిగినట్టుగానే ఇప్పుడు కూడా జరుగుతున్నాయనే భ్రమలో బీఆర్ఎస్ నాయకులు జీవిస్తున్నారని ఎద్దేవా విమర్శించారు.

## కాంగ్రెస్-ఎన్సీ మేనిఫెస్టో చూసి పాక్ సంబరాలు

(మొదటి పేజీ తరువాయి)

ప్రజాస్వామ్యాన్ని నిర్వీర్యం చేశారని దుయ్యబట్టారు. వారి స్వార్థం కారణంగా కాశ్మీరీ ప్రజలకు పెను నష్టం వాటిల్లిందన్నారు.1980ల్లో ఏం జరిగిందో మర్చిపోయారా? ఆ మూడు పార్టీలు (కాంగ్రెస్, నేషనల్ కాన్ఫరెన్స్, పీడీపీ) జమ్మూకశ్మీర్‌ను వారి సొంత సామ్రాజ్యంగా భావించాయి. ఆ మూడు కుటుంబాలవారు (గాంధీ, ముఫ్తీ, ఒమర్ అబ్దుల్లా కుటుంబం) కాకుండా ఇంకెవర్నీ రాజకీయాల్లోకి రానిచ్చేవారు కాదు. విద్యకు దూరమైన మన యువత చేతిలో వారు రాళ్లు పెట్టారు. వారి స్వప్రయోజనాల కోసం మన పిల్లల భవిష్యత్తు నాశనం చేస్తున్నారు. జమ్మూకాశ్మీర్‌పై కుట్రలు చేసే ప్రతి శక్తినీ ఓడించి తీరుతామని ప్రధాని మోడీ స్పష్టం చేశారు.కాంగ్రెస్, ఎన్సీల మేనిఫెస్టోకు పాకిస్థాన్ రక్షణ మంత్రి మద్దతు తెలిపారని.. ఆ పార్టీలు పాకిస్థాన్ అజెండాను అమలు చేస్తున్నాయంటూ ప్రధాని మోడీ మండిపడ్డారు. ఆర్టికల్ 370 రద్దు తర్వాత వేర్పాటువాదం, ఉగ్రవాదం క్షీణించాయని.. వాటిని ఇంకా పూర్తిగా నిర్మూలిస్తామన్నారు. ఈ భూమ్మీద ఏ శక్తీ ఆర్టికల్ 370ని వెనక్కి తీసుకురాలేదని తేల్చిచెప్పారు.

## ఎన్నికల కమిషనర్‌గా కుముదిని బాధ్యతలు



**తొలి అక్షరం/హైదరాబాద్,సెప్టెంబర్19:** తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిషనర్‌గా నియమితులైన ఐఏఎస్ అధికారి రాణి కుముదిని బాధ్యతలు స్వీకరించారు. 1988 ఐఏఎస్ బ్యాచ్‌కి చెందిన రాణి కుముదిని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల్లో వివిధ హోదాల్లో పనిచేసి గత జులైలో పదవీ విరమణ పొందారు. రాణి కుముదిని రాష్ట్ర ఎన్నికల కమిషనర్‌గా నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం రెడ్రోజుల క్రితం ఉత్తర్వులు జారీ చేసింది. గురువారం మాసబ్ట్యాంక్‌లోని రాష్ట్ర ఎన్నికల సంఘం కార్యాలయంలో ఎస్ఈసీగా ఆమె బాధ్యతలు చేపట్టారు. మూడేళ్లపాటు రాష్ట్ర ఎన్నికల కమిషనర్‌గా కొనసాగనున్నారు.

# రాహుల్ వదిలిన బాణాన్ని నేను

**- అధిష్టానం కోరుకున్నట్లుగా పనిచేస్తా...: పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్**

**తొలి అక్షరం/హైదరాబాద్,సెప్టెంబర్19:** వెనుకబడిన వర్గాల విషయంలో ఎక్కడా వెనక్కి తగ్గే ప్రసక్తే లేదని తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ స్పష్టం చేశారు. తన కార్యవర్గంలో 60శాతం మంది ఎస్సీ, ఎస్టీ, బీసీలకు అవకాశం కల్పిస్తానన్నారు. పీసీసీ మాజీ అధ్యక్షుడు హనుమంతరావు ఆధ్వర్యంలో రవీంద్రభారతిలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మహేశ్‌కుమార్ గౌడ్‌ను ఘనంగా సత్కరించారు. పలువురు మంత్రులు, ప్రభుత్వ విప్‌లు, ఎమ్మెల్యేలు, కమిషన్ ఛైర్మన్లు, సీనియర్ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహేశ్‌కుమార్ గౌడ్ మాట్లాడుతూ... బీసీల కులగణన గురించి భాజపా, భారాస చేస్తున్న విమర్శలను తిప్పికొట్టారు. ఆ రెండు పార్టీలకు బీసీల గురించి మాట్లాడే హక్కు లేదన్నారు. తాను రాహుల్ గాంధీ వదలిన బాణాన్నని చెప్పిన ఆయన.. అధిష్ఠానం కోరుకున్నట్లుగా నడచుకుంటానని స్పష్టం చేశారు. సెక్రటేరియేట్ ఎదుట ఏర్పాటు చేసిన మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ విగ్రహాన్ని తొలగిస్తామని కేటీఆర్ అంటున్నారని, ఇక భారాస అధికారంలోకి రావడం కలేనని ఎద్దేవా చేశారు. గత పదేళ్ల పాలనలో తెలంగాణ తల్లి ఎందుకు గుర్తు రాలేదని నిలదీశారు. బడుగు బలహీన వర్గాల మద్దతుతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందన్న ఆయన.. వారందర్నీ గుండెల్లో పెట్టుకొని వారి కలలను నిజం చేస్తూ ముందుకు వెళ్తామని స్పష్టం చేశారు. కులాలను పక్కన పెట్టి, బీసీలంతా ఐక్యంగా ముందుకు కదలాలని పిలుపునిచ్చారు.




## మునిసిపాలిటీల్లో హైడ్రా లాంటి వ్యవస్థ తేవాలి

**- మెదక్ ఎంపీ రఘునందన్ రావు**

**తొలి అక్షరం/సంగారెడ్డి,సెప్టెంబర్19:** అన్ని మునిసిపాలిటీల్లో హైడ్రా లాంటి వ్యవస్థ తేవాలని మెదక్ ఎంపీ రఘునందన్ రావు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కోరారు. అమీన్ పూర్‌లో ప్రైవేట్ సర్వే నెంబర్ వేసి ప్రభుత్వ భూమిలో అపార్ట్‌మెంట్ కట్టారని చెప్పారు. రెవెన్యూ అధికారులు అపార్ట్ మెంట్‌లో ఉంటున్న వారికి నోటీసులు ఇచ్చారని గుర్తుచేశారు. అమాయకులు ఎంతో మంది ఇలా నష్టపోతున్నారని చెప్పారు. ఇవాళ(గురువారం) సంగారెడ్డిలో పర్యటించారు. ఈ సందరన్భంగా రఘునందన్ రావు మాట్లాడుతూ... బీఆర్ఎస్ హయాంలో పదేళ్లలో ఆస్పత్రుల్లో ఎన్నో మరణాలు సంభవించాయని ఆరోపణలు చేశారు. తెలంగాణలో అధికారం కోల్పోయామనే బాధలో మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, మాజీ మంత్రి కేటీఆర్ అర్ధరహితమైన .మాటలు మాట్లాడుతున్నారని విమర్శలు చేశారు. ఒక సంఘటనను చూపించి.. కొత్తగా వచ్చిన ప్రభుత్వంలో ఏదో మార్పు జరగాలని కోరడం ఏంటని ప్రశ్నించారు. తాను కాంగ్రెస్ ప్రభుత్వానికి మద్దతుగా మాట్లాడటం లేదని అన్నారు. బీఆర్ఎస్ పదేళ్లలో ఏం చేయలేని అసమర్థులని విమర్శించారు. కేసీఆర్ హయాంలో ఆస్పత్రులను అద్భుతంగా చేసుంటే .. ఆ డాక్టర్లకు కల్పించాల్సిన సౌకర్యాలు ఏమయ్యాయని నిలదీశారు. గాంధీలో ఎంతమంది చనిపోయారో బీఆర్ఎస్ హయం నుంచి ఇప్పటివరకు లెక్కలు చెప్పాలని డిమాండ్ చేశారు. రాజకీయాల కోసం విమర్శించడం సరికాదని అన్నారు. రైతు ఆత్మహత్యలు బీఆర్ఎస్ హయాంలో జరిగాయి.. ఇప్పుడు జరుగుతున్నాయని చెప్పారు. మాజీ మంత్రులు కేటీఆర్, హరీష్ రావులు ఫ్రస్టేషన్‌లో మాట్లాడుతున్నారని ఎంపీ రఘునందన్ రావు అన్నారు.

# ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల నిర్మాణం

**- వచ్చే నెలాఖరులోగా ప్రారంబించాలి**

**- అధికారులకు సిఎస్ శాంతికుమారి ఆదేశం**

**తొలి అక్షరం/హైదరాబాద్,సెప్టెంబర్19:** కొడంగల్, మధిర నియోజకవర్గం, లక్ష్మీపురం గ్రామంలో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల నిర్మాణ పనులను వచ్చే నెలాఖరులోగా ప్రారంబించాలని అధికారులను సిఎస్ శాంతికుమారి ఆదేశించారు. గురువారం సచివాలయంలో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ పర్యవేక్షణ కోసం ఏర్పాటైన మేనేజ్‌మెంట్ కమిటీ మొదటి సమావేశం జరిగింది. సమావేశానికి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి అధ్యక్షత వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ కొడంగల్, మధిర నియోజకవర్గం, లక్ష్మీపురం గ్రామంలో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల నిర్మాణ పనులను వచ్చే నెలాఖరులోగా ప్రారంబించాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో పరిపాలనా అనుమతుల కోసం ప్రతిపాదనలు సమర్పించేందుకు అనుసరించాల్సిన విధానాలు, ప్రతిపాదనల పక్రియకు నోడల్ విభాగం ఖరారుపై చర్చించారు. సమీకృత రెసిడెన్షియల్ పాఠశాలల నిర్వహణ, రెసిడెన్షియల్ పాఠశాలలకు భూములు కేటాయించడంపై సమావేశంలో చర్చించారు. ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల నిర్మాణ పురోగతిని పర్యవేక్షించేందుకు ప్రతివారం సమావేశాలు నిర్వహించాలని నిర్ణయించారు. ప్రభుత్వ సలహాదారు శ్రీనివాస్‌రాజు, ముఖ్య కార్యదర్శులు నవీన్ మిట్టల్, బి వెంకటేశం, సందీప్ కుమార్ సుల్తానియా, శ్రీధర్, ఆర్థిక శాఖ ప్రత్యేక కార్యదర్శి కృష్ణభాస్కర్, ఇతర ఉన్నతాధికారులు సమావేశంలో పాల్గొన్నారు.



## వేదశ్రీ జ్యువెలరీ గోల్డ్ వర్క్ ఆధ్వర్యంలో మహా అన్న ప్రసాద వితరణ కార్యక్రమం



**తొలి అక్షరం/మిర్యాలగూడ ప్రతినిధి, సెప్టెంబర్ 19:** వేములపల్లి nsp క్యాంపు శ్రీరామ్ యువసేన ఆధ్వర్యంలో మహా అన్న ప్రసాద వితరణ కార్యక్రమం వేదశ్రీ జ్యువలరీ గోల్డ్ వర్క్ ప్రోప్రైటర్ జిల్లేపల్లి సంతోష్ లిఖిత దంపతులు అన్న ప్రసాద వితరణ చేయడం జరిగింది. శ్రీరామ్ యువసేన కమిటీ సభ్యులు కోటేష్ నవీన్ రెడ్డి సాయి శశి రవి సంతు నాగరాజు సాయి అలివేలు అనిత సుకన్య భక్తులు పాల్గొన్నారు.

## తొరూర్ ఎంపీడీవో ఆఫీస్‌లో అఖిలపక్ష సమావేశం

**- స్థానిక సంస్థల ఎన్నికలపై సమీక్ష - అఖిలపక్ష సమావేశానికి హాజరైన జనసేన పార్టీ నాయకులు - పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జి వెల్తూరి నాగేష్**



**తొలి అక్షరం/తోరూర్ రూరల్, సెప్టెంబర్ 19:** పాలకుర్తి నియోజకవర్గంలోని తొర్రూరు మండల కార్యాలయంలో ఎంపీడీవో ఆధ్వర్యంలో అఖిలపక్ష మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగింది. స్థానిక సంస్థల ఎన్నికల గురించి చర్చించడం జరిగింది. ఈ సమావేశానికి అఖిలపక్ష నాయకులతో పాటు జనసేన పార్టీ తరపున జనసేన పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జి వెల్తూరి నగేష్ పాల్గొని మాట్లాడుతూ.. ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు జరగాలని పక్షపాతం లేకుండా అధికారులు పనిచేయాలని వారు కోరారు. వారితోపాటు జనసేన పార్టీ ముఖ్య సలహాదారులు పల్లెర్ల రమేష్ పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి యువ నాయకుడు మాదారపు చరణ్ హార్దిక సాయం




**తొలి అక్షరం/చెన్నారావుపేట, సెప్టెంబర్ 19:** మండల కేంద్రంలోని లింగగిరి గ్రామానికి చెందిన పులి నరసయ్య ఇటీవలే అనారోగ్య కారణంతో మరణించడం జరిగింది అయితే వారి కుటుంబానికి స్థానిక ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల అనుసారం కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు మదారపు చరణ్ కుమార్ 50 కేజీల బియ్యాన్ని అందించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియ జేయడం జరిగింది ఈ కార్యక్రమం లో సప్పిడీ సాగర్,లవకుశ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా నిర్మించుకున్న కట్టడాలను వెంటనే కూల్చివేయాలి



**తొలి అక్షరం/నరసింహుల పేట, సెప్టెంబర్ 19:** అక్రమంగా నిర్మించుకున్న కట్టడాలను వెంటనే కూల్చివేయాలని గ్రామస్తులు పంచాయతీ కార్యాలయం ముందు ధర్నా చేపట్టారు. గురువారం మహబూబాబాద్ జిల్లా నర్సింహులపేట మండలం పడమటిగూడెం గ్రామంలో నిబంధనలకు విరుద్ధంగా నిర్మించుకున్న కట్టడాలపై అధికారులు ఉక్కు పాదం మోపాల్సిన సమయం ఆసన్నమైందని వారు ఆరోపించారు. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామంలోని బొడ్రాయి సమీపంలో, నడిగడ్డ ప్రాంతంలో, గ్రామ ప్రధాన కూడలి వద్ద రోడ్డు సరిహద్దును కొందరు ఆక్రమించుకొని నిర్మించుకున్న వారిపై అధికారులు చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. మరియు గ్రామంలో వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితులు ఏర్పడుతున్నాయని వారు ఆరోపించారు. ఇదే అంశంపై స్థానిక ఎంపీడీవో కు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో గ్రామస్తులు దారం వేదయ్యా, హెచ్ వెంకన్న, యాకయ్య, వెంకటరెడ్డి, తదితరులు ఉన్నారు.



# మంగళవారం సాయినగర్ రాజా గణపతి నిమర్జనం

**- శ్రీ రామాంజనేయ దళ్ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు నేషనల్ బేడ (బుడగ) జంగం రిజర్వేషన్ పోరాట సమాఖ్య సంఘం నేషనల్ జనరల్ సెక్రెటరీ పత్తి లక్ష్మణ్**





**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో (సాంబ), సెప్టెంబర్19:** తొర్రూర్ మున్సిపాలిటీ పట్టణ కేంద్రంలోని సాయినగర్ రాజా గణపతి నవరాత్రి ఉత్సవాల్లో మంగళవారం చివరి రోజు నిమజ్జనం సందర్భంగా శ్రీరామాంజనేయ దళ్ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు నేషనల్ బేడ (బుడగ) జంగం రిజర్వేషన్ పోరాట సమాఖ్య సంఘం నేషనల్ జనరల్ సెక్రెటరీ పత్తి లక్ష్మణ్ ఆధ్వర్యంలో వారి బృందం పత్తి లక్ష్మణ్ ఆహ్వానం మేరకు తొలి అక్షరం తెలుగు దినపత్రిక రిపోర్టర్ పస్తం సాంబ వినాయకుని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అయోధ్య బాల రాముడు రూపంలో వినాయకుని ప్రతిష్టించారు అని సాయినగర్ రాజా గణపతి టీం సభ్యులు తూర్పాటి సతీష్,తూర్పాటి శివ,తూర్పాటి విష్ణు,తూర్పాటి నిలేష్, తూర్పాటి సమ్మల్, తూర్పాటి సంపత్, చార్ల సతీష్, పత్తి పవన్,వినుకొండ కృష్ణ, కిన్నెర సాగర్,తూర్పాటి దీపక్, టేకి గోపి, తూర్పాటి యోగేష్, కిన్నెర అక్షయ్, గంధం నిహాల్, పేర్ల సిద్దు, పత్తి ప్రణవ్, తూర్పాటి సిద్దు, తూర్పాటి చింటూ, తూర్పాటి శివ, కిన్నెర స్వరాజ్,ని అభినందించారు. ఈ కార్యక్రమంలో శ్రీ రామాంజనేయ దళ్ సంస్థ కార్యకర్తలు పేర్ల శ్రీనాథ్, తూర్పాటి సుబ్రహ్మణ్యం, బేడ (బుడగ)జంగం నాయకులు కుల పెద్దమనుషులు తదితరులు పాల్గొన్నారు.

# చిరు వ్యాపారి చిరు సాయం..!!

**- ప్రతి ఒక్కరూ సేవ గుణం కలిగి ఉండాలి... - 10 వేలు సీఎం సహాయ నిధికి విరాళం.. - అభినందించిన ఎమ్మెల్యే మురళి నాయక్..**

**తొలి అక్షరం/నెల్లికుదురు,(కేసముద్రం)సెప్టెంబర్ 19:** మనకేంటి లే అనుకొనే రోజుల్లో చిరు వ్యాపారి



చిరు సాయం చేయడం అభినందించవలసిన విషయమని ఎమ్మెల్యే డాక్టర్ భూక్యా మురళీ నాయక్ అన్నారు. మండల కేంద్రమునకు చెందిన బనిశెట్టి విజయ వెంకటేష్ లు పిడిఎస్ఎస్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో సీఎం సహాయ నిధికి పదివేల రూపాయల బ్యాంకు చెక్కును అంద జేయడం జరిగింది. మహబూబాద్ శాసనసభ్యులు భూక్య మురళి నాయక్ చేతుల మీదుగా అందజేయడం జరిగినది . ఈ సందర్భంగా ఎమ్మెల్యే భూక్య మురళి నాయక్ మాట్లాడుతూ సీఎం సహాయనిధికి చిరు వ్యాపారి బనిశెట్టి విజయ వెంకటేశులు ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ తన కు కలిగిన దాంట్లో కొంచెం కొంచెం దాచుకుని ఈ రీతిగా 10 వేలు రూపాయలుఅందజేయడం అభినందనీయమని తుఫాను ఉధృతికి నీటిలో కొట్టుకుపోయి ఆస్తి నష్టం జరిగిన కుటుంబాలకు ఈ సహాయనిధి వెళ్తుందని ప్రతి ఒక్కరూ తమకున్న దాంట్లో కొంచెం సహాయం చేసేందుకు ముందుకు రావాలని నియోజకవర్గ ప్రజలకు పిలుపునిచ్చారు, అధ్యక్షులు అల్లం నాగేశ్వరావు మాట్లాడుతూ బనిశెట్టి వెంకటేష్ దంపతులు పిడిఎస్ఎస్ ఆధ్వర్యంలో ఎన్నో సేవా కార్యక్రమాలు 10 సంవత్సరాలకు పైగా చేస్తున్నారని ప్రతి ఒక్కరూ సేవ దాతృత్వం కలిగి ఉండాలని వారు పిలుపునిచ్చారు, బనిశెట్టి విజయ వెంకటేష్ సంస్థ నిర్వాహకులు మాట్లాడుతూ మాకు ఉన్న దాంట్లో కొంచెం ఇతరులకు పెట్టాలని మా తండ్రి చక్రపాణి చెప్పారని ఆయన చెప్పే మాటలను మేము ఆచరిస్తామని ఆ దేవుని దయ మీ అందరి ఆశీర్వాదాల తో భవిష్యత్తులో ఎన్నో గొప్ప కార్యాలు సేవ కార్యక్రమాలు చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సీఎం సలహాదారులు వేం నరేందర్ రెడ్డి రాష్ట్రంలో మంచి పరిపాలన చేస్తున్నారని అందుకు సహాయంగా మేము ఈ చిన్న కార్యక్రమం చేస్తున్నామని వారు ఈ సందర్భంగా వెల్లడించారు ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల అభ్యసన సామర్థ్యంలను పెంపొందించాలి

**- జిల్లా ఆకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ ఉండ్రాతి సుజన్ తేజ**

**తొలి అక్షరం/చెన్నారావుపేట, సెప్టెంబర్ 19:** మండలంలోని చెన్నారావుపేట హైస్కూల్ యందు మండల స్థాయి ప్రైమరీ లెవల్ స్కూల్ కాంప్లెక్స్ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమం లో జిల్లా ఆకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ ఉండ్రాతి సుజన్ తేజ పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ను ఉద్దేశించి మాట్లాడుతూ.. ఉపాధ్యాయులు ప్రతి పాఠశాలలో విద్యార్థుల అభ్యసన సామర్థ్యం లను పెంపొందించే విధంగా కృషి చేయాలని తెలిపారు. అలాగే నవంబర్ నెలలో జరిగే న్యాస్ పరీక్ష కు విద్యార్థులను సంసిద్ధం చేయాలని ప్రాక్టీస్ టెస్ట్ లను ఏర్పాటు చేయాలని విద్యార్థులను ఎఫ్.ఆర్.ఎస్ యాప్ ద్వారా ప్రతి రోజు హాజరు తీసుకోవాలని తెలిపారు. అలాగే పాఠశాలల్లో అన్ని రిజిస్టర్ లను అప్డేట్ చేసుకోవాలని మధ్యాహ్న భోజనం నూ మెనూ ప్రకారం పెట్టించాలని తెలిపారు. ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలని తెలిపారు. కాంప్లెక్స్ సమావేశాలకు ఉపాధ్యాయులు తప్పనిసరి గా హాజరు కావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల నోడల్ ఆఫీసర్ సరళ,చెన్నారావుపేట కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు పాపమ్మ,పాపయ్యపేట్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ప్రభాకర రావు ,న్యాస్ నిపుణులు చారి మరియు కాంప్లెక్స్ రిసోర్సు పర్సన్స్ కిరణ్,రవి,సత్యనారాయణ మరియు ప్రధానోపాధ్యాయులు రవీందర్ రెడ్డి,సూరయ్య, సురేందర్, కట్టస్వామి, నర్సింహారెడ్డి, యాకయ్య,వెంకన్న,శౌరీలు,మాదురి,మంజులా రాణి,సుధాకర్ రెడ్డి రమేష్ వీరభద్రయ్య, కుమారస్వామి, విజేందర్,శ్రీనివాస్ మరియు సిఆర్పీ లు సంపత్, స్వామి, శిల్ప,బాలులు పాల్గొన్నారు.



# నిమజ్జనం చేసిన వినాయక విగ్ర శిథిలాలను సామాగ్రిని తొలగించాలి

**- చెరువులు కలుషితం కాకుండా చూడాలి**

**- సిరికొండ విక్రమ్ కుమార్, మదర్ వాలంటరీ ఆర్గనైజేషన్ - ఫౌండర్**



**తొలి అక్షరం/ తోరూర్ రూరల్, సెప్టెంబర్ 19:** గణపతి నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని తొర్రూరు డివిజన్ లోని పెద్ద చెరువులో నిమజ్జనం చేసిన ప్లాస్టర్ ఆఫ్ పారిస్ తొ తయారు చేసిన వినాయక విగ్రహ శిథిలాలను, పూజా సామాగ్రిని చెరువులో నుంచి తొలగించాలని మదర్ వాలంటరీ ఆర్గనైజేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు సిరికొండ విక్రమ్ కుమార్ అన్నారు. గురువారం తొర్రూరు పెద్ద చెరువును ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాస్టర్ ఆఫ్ ప్యారిస్ తొ తయారుచేసిన విగ్రహాలను చెరువులో వేయడం ద్వారా అవి త్వరగా కరుగక పోవడం, చెరువులోని నీరు కలుషిత అవ్వడం జరుగుతుంది అని అన్నారు. దీంతో చెరువులోని జలచరాలు మృత్యువాత పడుతున్నట్లు ఆవేదన వ్యక్తం చేశారు. చెరువు నుండి వ్యవసాయ పొలాలకు వెళ్లే నీరు ద్వారా వ్యవసాయ భూముల్లోని పంటలు దెబ్బతినే అవకాశం ఉందన్నారు. రైతులను దృష్టిలో ఉంచుకొని నీటిలో ఉన్న గణేష్ ని విగ్రహ శిథిలాలను డంపింగ్ యాడ్ కు తరలించాలని డిమాండ్ చేశారు. మట్టి విగ్రహాలపై అవగాహన కల్పించడంలో విఫలమైన అధికారులు కనీసం ఈ విగ్రహాలనైన చెరువుల నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు.

## ప్రైవేట్ పేద ఉపాధ్యాయుడు మురలన్న కుటుంబానికి..మన వంతు ఆర్థిక సహాయం చేద్దాం.!!

**- సెలవు రోజైన కూడా మురళి సార్ ఎక్కడ ఉన్నాడంటే స్కూల్లో మురళి సార్‌కు ఆస్తులు లేవు, భూములు లేవు.. - కుటుంబానికి( భార్య, బిడ్డ,కొడుకు) బాసటగా నిలిద్దాం**



**తొలి అక్షరం/ఇనుగుర్తి, సెప్టెంబర్19:** విద్యార్థుల విద్యాభివృద్ధికి కోసం తన జీవితాన్నే ఫణంగా పెట్టిన పేద గురువు మురళి సార్...ఉన్నోడి పిల్లలనైన,పేదోడి పిల్లలైన తన పిల్లలనుకునుని, విద్యార్థుల తండ్రి కూడా గోరు ముద్దలు తినిపించలేదేమో కానీ తన విద్యార్థులందరికీ మధ్యాహ్న భోజన సమయంలో అన్నం తినిపించిన పెంచిన గురువు మురళి సార్...సెలవు రోజైన కూడా మురళి సార్ ఎక్కడ ఉన్నాడంటే స్కూల్లో నే ఉంటాడు అనేదే సాధారణ జవాబు...అలాంటి మురళి సార్,కు ఆస్తులు లేవు,భూములు లేవు.. అలాంటి మురళి సార్ అనుకోకుండా స్వర్గీయులైనందున వారికి మనందరం (పాత విద్యార్థులు,విద్యార్థుల తల్లిదండ్రులు, సమాజ సేవకులు, రాజకీయ నాయకులు) తోచిన సహాయం చేసి ఆ కుటుంబానికి( భార్య, బిడ్డ,కొడుకు) బాసటగా నిలిద్దాం.సహాయం చేసే వారు 9885360347 ఈ నెంబర్ కు ఫోన్ పే,గూగుల్ పే చేయగలరు.

## బాల్యమిత్రులు మురళి కూతురుకి 1998 ఎస్ఎస్సి బ్యాచ్ ఆర్థిక చేయూత

**- వెనన‌గండ్ల మురళి మోహన్ ప్రైవేట్ స్కూల్ టీచర్ - వెననగండ్ల అక్షయ పేరుమీద 50వేల రూపాయలు ఇనుగుర్తి పోస్ట్ ఆఫీస్‌లో ఫిక్స్ డిపాజిట్ - అంకితభావం కలిగిన ఉపాధ్యాయుని కుటుంబమునకు ఆర్థిక సహాయం: ఎస్ఎస్ సి 1997-98 మిత్రులు**



**తొలి అక్షరం/ఇనుగుర్తి, సెప్టెంబర్ 19:** గత 20 సంవత్సరాల కాలం నుండి ఉపాధ్యాయ వృత్తిని చేపట్టి గతవారం అనారోగ్య కారణాలతో వెననగండ్ల మురళి మోహన్ ప్రైవేట్ స్కూల్ టీచర్ మరణించడం జరిగింది. విద్యార్థులకు విద్యాబుద్ధులు, క్రమశిక్షణ నేర్పించి క్రొవ్వత్తి తాను కరిగిపోతూ వెలుగును ఎలా ఇస్తుందో అదే మాదిరిగా తన అనారోగ్య సమస్యను సైతం పక్కనపెట్టి నిత్యం తన విధిని తాను చక్కగా నిర్వర్తించిన నిత్యకృశీవలుడు మోహన్ సార్ .అలాంటి అంకితభావం కలిగిన ఉపాధ్యాయుని కుటుంబమునకు ఆర్థిక సహాయం చేయాలనే ఉద్దేశంతో తన మిత్రబృందం తన కూతురగు వెననగండ్ల అక్షయ పేరుమీద 50వేల రూపాయలు ఇనుగుర్తి పోస్ట్ ఆఫీస్ లో ఫిక్స్ డిపాజిట్ చేపించి భవిష్యత్తులో ఆర్థిక అవసరలకు ఉపయోగపడేలా మిత్రుల యొక్క సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని తెలియజేశారు. ఈ ఆర్థిక సహాయంలో ఎస్ఎస్ సి 1997-98 మిత్రులతో పాటు మాసిరెడ్డి రమేష్ రెడ్డి ప్రభుత్వ టీచర్ సహకరించారు .ఈ కార్యక్రమంలో మామిడి అశోక్, వేముల శ్రీనివాస్ ,అల్లం సోమయ్య, గుండ్రపల్లి రవీందర్, మంగ్యా నాయక్, బొర్ర శ్రీనివాస్, బండి వెంకన్న ,నాగేంద్ర చారి ,పూజారి వెంకటేశ్వర్లు, ఉడత సతీష్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## హెల్త్ అండ్ సానిటేషన్ అవగాహన సదస్సు

**- మండల వైద్యాధికారి రవి ఆధ్వర్యంలో ...**



**తొలి అక్షరం/డోర్నకల్/మరిపెడ, సెప్టెంబర్ 19:** మహబూబాద్ జిల్లా మరిపెడ మున్సిపాలిటీ కేంద్రలో జరిగిన ఐసీడీస్ పరిధిలో ఉన్న అంగన్వాడీ మరియు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఉన్న అంగన్వాడీ సూపెర్వైసోర్ మరియు ఆరోగ్య సిబ్బంది తో సప్లమెంటరీ ఫీడింగ్ ప్రోగ్రాం మరియు హెల్త్ శానిటేషన్ న్యూట్రిషన్ డే కార్యక్రమం పై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో ముఖ్యంగా పోషణ లోపం ఉన్నా, రక్తహీనత, బరువు తక్కువ, ఎత్తు తక్కువ ఉన్న పిల్లలను గుర్తించి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు రిఫర్ చేసి చికిత్స చేయడం అవసరమైతే జిల్లా కేంద్రాలలో చికిత్స అందించడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమం లో సీడీపీఓ ఎల్లమ్మ, డాక్టర్ రవి, డాక్టర్ చైతన్య, డాక్టర్ సౌజన్య,పల్లె దవాఖాన సిబ్బంది డాక్టర్ వాణి సతీష్, సిరి,ఝాన్సీ, సిరి సాయిశ్రీ సూపెర్వైసోర్స్ ఉషారాణి, పద్మ, రాజ్యలక్ష్మి, రాణి, ఏఎన్ఎం లు తదితరులు పాల్గొన్నారు.

# కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

**- లబ్ధిదారులకు చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ డా.రామచంద్రు నాయక్ - ముఖ్యఅతిథిగా మహబూబాద్ ఎంపీ బలరాం నాయక్**







**తొలి అక్షరం/డోర్నకల్/మరిపెడ, సెప్టెంబర్ 19:** మహబూబాద్ జిల్లా మరిపెడ మున్సిపాలిటీ కేంద్రం లోనీ ఆడిటోరియంలో కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమం మరిపెడ తహసిల్దార్ సైదులు ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి డోర్నకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రు నాయక్ వారి వెంట మహబూబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్ ఈ కార్యక్రమానికి హాజరు కావడం జరిగింది లబ్ధిదారులకు వారి చేతుల మీదుగా చెక్కులు అందించడం జరిగింది అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు ప్రతి ఒక్కటి తప్పకుండా నెరవేరుస్తాం అన్నారు త్వరలో ఇందిరమ్మ ఇల్లులు కూడా ఇచ్చే బాధ్యత కాంగ్రెస్ పార్టీ తీసుకుంటుంది అన్నారు ఇప్పటికే మహిళలకు ఉచిత బస్సు ఉచిత కరెంటు రైతు రుణమాఫీ లాంటి పథకాలు అమలు చేశాము మిగతావి కూడా పూర్తి చేస్తాం అన్నారు ఈ కార్యక్రమంలో మరిపెడ తహసిల్దార్ సైదులు మరిపెడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పెండ్లి రఘువీరారెడ్డి మరిపెడ టౌన్ అధ్యక్షుడు తాజుద్దీన్ అంబరీష రాంలాల్ అప్జల్ గంగయ్య ఐలమల్లు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల ఫీజు రియేంబర్స్ మెంట్ వినతిపత్రం ఇవ్వడానికి వెళ్లిన బీసీ సంఘనాయకుల అరెస్టు!

**- అరెస్టు చేయించడమేనా ప్రజా పాలన?**

**- సమస్యల పోరాటాలకు అరెస్టులు సబబేనా?**

**- బీసీ సంఘం జిల్లా నాయకులు డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్**





**తొలి అక్షరం/నర్సంపేట, సెప్టెంబర్ 19:** నర్సంపేటలో మెడికల్ కళాశాల ప్రారంభోత్సవానికి విచ్చేయిచున్న రాష్ట్ర మంత్రి వర్యులు దామోదర రాజనర్సింహ మరియు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి లకు విద్యార్థుల ఉపకార వేతనాలను చెల్లించాలని వినతిపత్రాన్ని ఇవ్వడానికి వెళ్తున్న బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ తో పాటు నర్సంపేట పట్టణ ఉపాధ్యక్షు డు మద్దెల శ్యామ్ కుమార్ యాదవ్ లను పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు.ఈ సందర్భంగా డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గత 3 సంవత్సరాల నుండి విద్యార్థుల ఉపకార వేతనాలు (ఫీజు రియేంబ ర్స్ మెంట్)లను ఇవ్వకుండా ప్రభు త్వాలు విద్యార్థుల జీవితాలతో ఆడుకుంటున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.తెలంగాణ విద్యార్థు ల పట్ల రాష్ట్ర ప్రభుత్వం స్పందించి విధ్యార్థులకు ఉపకార వేతనాలను వెంటనే చెల్లించాలని నర్సంపేట కు వచ్చిన రాష్ట్ర మంత్రులకు వినతి పత్రం ఇవ్వడానికి వెళ్లిన మమ్మల్ని పోలీసులు ముందస్తుగా అరెస్టు చేసి నర్సంపేట పోలీసు స్టేషన్ కు తరలించడం మరీదారుణమన్నారు కాంగ్రెస్ పార్టీ మాది ప్రజా పాలన ప్రభుత్వం అని చెప్పుకుంటున్నారే విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం వినతిపత్రాన్ని ఇవ్వడానికి వెళ్తున్న వారిని పోలీసులతో అరెస్టులు చేయించడమేనా ప్రజా పాలన అంటే ఇదేనా అని శ్రీనివాస్ ఆవేదన వ్యక్తం చేశారు.రాష్ట్ర ప్రభు త్వం విద్యార్థుల ఉపకార వేతనాల ను తక్షణమే పరిష్కరించి చెల్లించా లని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేని పక్షంలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా నిరసన,ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. అనంతరం నర్సంపేట కు వచ్చిన మంత్రులు వెళ్లిన తర్వాత స్వంత పూచికత్తుతో విడుదల చేశారని తెలిపారు.

# నిరుపేద కుటుంబాలకు అండగా నిలిచిన మాల మహానాడు ఖమ్మం జిల్లా కమిటీ

**తొలి అక్షరం/తిరుమలాయపాలెం సెప్టెంబర్ 19:** ఖమ్మం జిల్లా ఖమ్మం కార్పొరేషన్ పరిధిలోగల వికలాంగుల కాలనీ 57 డివిజన్ మరియు 60వ డివిజన్ రామన్నపేట నివాసులైన నిరుపేద కుటుంబాలకు చెందినవారు మరియు అకాల వర్షాల వలన వరదలకు మునిగి పోయి సర్వం కోల్పోయిన వారైన గోలి సంజీవరావు గురవమ్మ పిల్లి కుమారి పిల్లి సుశీల నామ సంధ్యారాణి (మాలలు )అనువారికి మాల మహానాడు ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో 10 కేజీల బియ్యం నిత్యవసర సరుకులు దుస్తులు అందించారు వీరిని ఉద్దేశించి గుంతేటి వీరభద్రయ్య మాట్లాడుతూ మాల మహానాడు స్థాపించిన కానుండి ఒకపక్క ఎస్సీ ఏ బి సి డి ల వర్గీకరణను అడ్డుకుంటూ మాలలను ఐక్యత చేస్తూ అనేక స్థానిక సమస్యల పరిష్కార మార్గాల వైపు ప్రయాణం చేస్తూనే నిరుపేద కుటుంబాలపైన ఆధిపత్య కులాలు చేస్తున్న దాడులను ఎదురుకుంటూన్న మన్నారు అలాగే పైచదువులలో వారి ప్రతిభని చాటుకున్న నిరుపేద విద్యార్థులకు కనీస అవసరాల నిమిత్తం ఆర్థిక సహకారం చేస్తూ ఆదుకోవడం జరుగుతుందని అన్నారు చనిపోయిన వారికి భూ స్థాపితం చేయలేని వారికి కూడా కొంత ఆర్థిక సహకారం అందిస్తున్నామన్నారు ఈ విధంగా మన కమ్యూనిటీకి మాల మహానాడు తరపున సర్వీస్ చేస్తూ ముందుకు పోతున్నామని ఈ సందర్భంగా గుర్తు చేశారు అందులో భాగంగానే ఈరోజు నిరుపేదలైన మీకు కృతజ్ఞత విశ్వాసంతో సహకారం అందిస్తున్నామని గుర్తు చేశారు ఈ కార్యక్రమంలో స్టీరింగ్ కమిటీ సభ్యులు కొరివి దయానంద్ మాల మహానాడు ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి గుమ్మడి కనకరాజు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మెట్టు వెంకటేశ్వర్లు నగర అధ్యక్షుడు తురక నాగేశ్వరరావు జిల్లా ప్రచార కార్యదర్శి జమ్మి వీరబాబు సహాయ కార్యదర్శి నామ ఏసురత్నం తిరుమలాయపాలెం మాల మహానాడు గౌరవ సలహాదారులు నీరుడు లాజర్ తదితరులు వారికి ఆహార అవసరాలకు సహాయ సహకారాలు అందించారు.




# నర్సంపేటలో అక్రమ అరెస్ట్లను ఖండించిన మాజీమంత్రి హరీశ్ రావు

**- అక్రమ అరెస్టులు ప్రజాసామిక చర్య: మాజీ మంత్రి హరీష్ రావు**



**తొలి అక్షరం/నర్సంపేట, సెప్టెంబర్ 19:** నియోజకవర్గంలోని మంత్రులు వచ్చి నర్సంపేట మెడికల్ కాలేజీ, జనరల్ ఆసుపత్రి ప్రారంభిస్తున్నార న్న కారణంతో బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి సహా, బిఆర్ఎస్ నాయకులు,కార్య కర్తల ను హౌజ్ అరెస్టులు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం అన్నారు మెడికల్ కాలేజీ మంజూరు చేసి జిల్లా ప్రజల ఆకాంక్షలు నెరవేర్చింది కేసీఆర్ బిఆర్ఎస్ ప్రభుత్వం అయితే, ఆఘనతను తమ ఖతాలో వేసుకునేందుకు కాంగ్రెస్. ప్రభుత్వం కుటిలయత్నానిక పాల్పడుతున్నది అని ప్రజా పాలన అంటూ ప్రతిపక్ష నాయకులను అరెస్టులు, అష్టదిగ్బంధనాలు చేయడం అప్ర జాస్వామిక మైన చర్య.హౌజ్ అరెస్ట్ చేసిన పెద్ది సుదర్శన్ రెడ్డి సహా,బిఆర్ఎస్ నాయకులను,కార్యకర్తలను తక్షణమే విడుదల చేయాలని బిఆర్ఎస్ పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నాం.

# పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక

**- 40 ఏళ్ల తర్వాత కలిసిన విద్యార్థులు**



**తొలి అక్షరం/చెన్నారావుపేట, సెప్టెంబర్ 19:** మండలం లింగగిరి గ్రామం లోని ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో 1985-86 విద్యా సంవత్సర ఐదవ తరగతి చదివిన విద్యార్థు లు,40 సంవత్సరాల అనంతరం మళ్లీ అదే పాఠశాలలో ప్రత్యేకంగా కలుసు కున్నారు.ఈ ప్రత్యేక కార్యక్రమంలో బాల్య మిత్రులు తమజ్ఞాపకాలనుపంచుకుని పాఠశాల విద్యార్థులుగా ఉన్న రోజుల స్మృతులను నెమరు వేసుకుంటూ ఆనందించడం జరిగింది.అయితే ఈ అపూర్వ పునః కలయికతో సుమారు 85-86 బ్యాచ్‌కు చెందిన 30 మంది విద్యార్థులు హాజరయ్యారు.వారందరూ తమ జీవితంలో జరిగిన మార్పులను విజయాలను మరియు వ్యక్తి గత అనుభవాలను ఒకరికొకరు పంచు కున్నారు ఈసందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులను స్మరించుకోవడం మరియు పాఠశాల ప్రాంగణంలో తిరిగి అడుగు పెట్టడం వారికో ప్రత్యేకమైన అనుభూతిని కలిగించింది.క్రొత్త జ్ఞాపకాలు,పాత అనుబంధాలు,వారికి ఎంతో ఆనందాన్ని ఇచ్చిందని తెలిపారు అలాగే ఈ కార్యక్రమానికి పూర్తి సహాయ సహకారాలు అందించిన వారిని ఈ సందర్భంగా ఘనంగా సన్మానించడం జరిగింది అందరి తో గొప్పదనాన్ని గుర్తించడం జరిగింది.

# ఎర్రబారిన పంటలకు నష్ట పరిహారం అందించాలి


**- బిజెపి కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు చావా కిరణ్**



**తొలి అక్షరం/తిరుమలయపాలెం, సెప్టెంబర్ 19:** గత 15 రోజుల క్రితం కురిసిన వర్షాల వల్ల పత్తి పంటకు ఎర్ర తెగులు సోకిందని,రాష్ట్ర ప్రభుత్వం పత్తి రైతులకు ఎకరాకు 30 వేల నష్టపరిహారం అందించాలని బిజెపి కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు చావా కిరణ్, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి నల్లగట్టు శ్రీనివాస్ అన్నారు. తిరుమలాయపాలెం మండలం కాకరవాయి గ్రామంలో పర్యటించిన వారు ఎర్రబారిన పత్తి పంటలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మండల వ్యాప్తంగా పత్తి 2500 ఎకరాలు,వరి 2600 ఎకరాలు,మిర్చి 1730,పెసర 150 ఎకరాలు నష్టపోయారని వ్యవసాయ అధికారుల క్షేత్ర పరిశీలనలో తేలిందని ఆయన అన్నారు.పెట్టుబడి కోసం లక్షల రూపాయల అప్పు తెచ్చి పెడితే రైతులకు చివరికి కన్నీరు మిగిలిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని అన్నారు.పత్తి పంట కొన్నిచోట్ల ఎర్ర తెగులు బారిన పడగా, మరికొన్నిచోట్ల వర్షం నీరు నిల్వ ఉండటంతో మొక్కలు చనిపోతున్నాయి. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కిసాన్ సామాన్ నిర్విరామంగా రైతులకు సంవత్సరానికి మూడు విడుదలగా 6 వేల రూపాయలు అందిస్తున్నదని, కానీ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలను బురిడీ కొట్టించి అధికారంలోకి రాగానే రైతుబంధును నిలిపివేసిందని ఆయన అన్నారు. పంటలకు పసల్ బీమా పథకం అమలు చేస్తే రైతులకు ఇప్పుడు ఈ దుస్థితి వచ్చేది కాదని, తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం పత్తి మిర్చి ఇతర పంటలు నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందించాలని లేనియెడల బిజెపి కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో ధర్నాలు, రాస్తారోకోలు చేస్తామని ఆయన అన్నారు.

# చెన్నారావుపేట సహకార సంఘంలో జరిగే 67వ మహాసభను విజయవంతం చేయండి

**- చైర్మన్ ముద్దసాని సత్యనారాయణ రెడ్డి**



**తొలి అక్షరం/చెన్నారావుపేట, సెప్టెంబర్ 19:** మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం 67వ మహాసభను విజయవంతం చేయాలని సంఘ చైర్మన్ ముద్దసాని సత్యనారాయణ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ..కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన రెండు లక్షల రుణమాఫీ సందర్భంగా రైతులకు రుణాలు ఇవ్వడం జరుగుతు ందని ఈ సమావేశంలో నూతన రైతులకు రుణాలు ఇచ్చు విషయమై మొక్కజొన్న కొనుగోలు కేంద్రాల గూర్చి చర్చించ వలసిన మరికొన్ని అంశాలపై సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. కావున సంఘ పరిధిలోని పాలకవర్గ సభ్యులు ఆయా గ్రామాల రైతులు పాల్గొని మహా సభను విజయ వంతం చేయా లని సంఘం చైర్మన్ ముద్దసాని సత్యనారాయణ రెడ్డి తెలిపారు.

# మృతుడు కుటుంబానికి అండగా కందాల అభిమాని ఆర్మీ రవి




**తొలి అక్షరం/తిరుమలయపాలెం, సెప్టెంబర్ 19:** తిరుమలయ పాలెం మండలం సుద్ధవాగు తండ గ్రామపంచాయతీ పరిధిలో- ముజాయితీపురం గ్రామానికి చెందిన పుల్లూరు చంద్రయ్య అనారోగ్య కారణంగా మృతి చెందినారు విషయం తెలుసుకొని కందాల ఉపేందర్ రెడ్డి గారి అభిమాని ఆర్మీ రవి వారి కుటుంబాన్ని పరామర్శించి 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందించి పుల్లూరి చంద్రయ్య కుటుంబాన్ని ఓదార్చి, కుటుంబ సభ్యులతో మాట్లాడుతూ మీ కుటుంబానికి లిబిఆర్ఎస్ పార్టీలిఎప్పుడు అండగా అండగా ఉంటదని ఓదార్చి.ఈ కార్యక్రమంలో పాల్గొన్న బిఆర్ఎస్ పార్టీ మండల యూత్ అధ్యక్షులు బానోతు మోహన్ బానోతు పాషా నాయక్ పుల్లూరి ప్రభాకర్, పుల్లూరి వీరయ్య, పుల్లూరి శ్రీనివాస్, పుల్లూరి లచ్చి, పుల్లూరి నరేష్, పుల్లూరి మహేష్, పుల్లూరు నాగరాజు, పుల్లూరు ప్రశాంత్, పుల్లూరు మధు, పుల్లురి. సుధాకర్, పుల్లూరి మహేందర్ పుల్లూరు ప్రశాంత్ గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# ఆకతాయిలకు పోలీసుల కౌన్సిలింగ్: ఎస్సై సురేష్



**తొలి అక్షరం/నర్సింహులపేట, సెప్టెంబర్ 19:** బైక్, ఆటో లలో వచ్చిన విద్యార్థినిల పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తున్నట్లు సమాచారం మేరకు నర్సింహులపేట ఎస్ఐ సురేష్ పలువురు ఆకతాయిలను అదుపులోకి తీసుకున్నారు. నర్సింహులపేట ఆదర్శ పాఠశాల పరిసరాలలో ఆటోలలో ఉన్న సౌండ్ బాక్స్ లను స్వాధీన పరుచుకొని ఆకతాయిలకు కౌన్సిలింగ్ నిర్వహించారు. ఎస్ఐ మాట్లాడుతూ.. కొందరు యువకులు ఒంటరిగా ఉన్న బాలికలను వేధిస్తున్న ఆకతాయిలకు, ఈవ్ టీజింగ్ లకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. విద్యార్థినిల పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# హరిత హారం చెట్లు కోట్టివేత



**తొలి అక్షరం/నరసింహుల పేట, సెప్టెంబర్ 19:** రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వన మహోత్సవము, హరితహార పథకంలో లక్షలాది రూపాయలు ఖర్చు పెట్టి నాటిన మొక్కలు గొడ్డలి వేటుకు గురవుతున్నాయినర్సింహులపేట మండల కేంద్రము నుండి జయపురం గ్రామానికి పోవు రొడ్డుకు ఇరువైపులా హరిత హారం పథకంలో పెట్టిన చెట్లు నరికివేత కు గురువుతున్నా, ఇటు పంచాయతీ అధికారులు గాని అటు మండల అధికారులు గాని చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి ఎంతో ప్రజా ధనం వెచ్చించి హరిత హారంలో భాగంగా పెంచిన చెట్లను ఎలాంటి అనుమతులు లేకుండా ఇష్టం వచ్చినట్లు నరికేస్తున్నారు



ఇకనైనా అధికారులు స్పందించి చెట్లు నరికివేతకు గురి కాకుండా చర్యలు తీసుకోవాలని పర్యావరణ ప్రేమికులు కోరుతున్నారు

# సెంట్రల్ లైటింగ్ ఏర్పాట్లు

**- ప్రజలకు ఉపయోగపడే విధంగా ఉండాలని కోరుతున్న ప్రజలు - పొరుగురు పెత్తనం ఏమిటని.? ప్రశ్నిస్తున్న గ్రామస్తులు**

**తొలి అక్షరం/నర్సింహులపేట, సెప్టెంబర్ 19:** ఎస్డిఎఫ్ నిధులు నుండి "ఐమాక్స్ లైటింగ్" లు నర్సింహులపేట మండల కేంద్రంలో మూడు మంజూరయ్యాయి. అందులో ఒక్కొక్క లైటింగ్ కు రూ. 3.50 లక్షల నిధులు నిధులు మంజూరయ్యాయి. అందులో భాగంగా నర్సింహులపేట మండల కేంద్రంలో మూడు ఐమాక్స్ లైటింగ్ లో.. నర్సింహులపేట టెంపుల్ ఒక్కటి, వంతలపల స్టేజి వెళ్లే దారిలో ఒకటి, కొమ్ములవంచ క్రాస్ రోడ్ వద్ద ఒకటి చొప్పున మంజూరు కాగా, ఇటీవల స్థానిక ఎంపీడీవో కార్యాలయం ఎదురుగా అంబేద్కర్ విగ్రహం పక్కన ఎంపీ నిధుల నుండి ఆనాటి మహబూబాబాద్ ఎంపీ మలోతు కవిత ఏర్పాటు చేసిన సెంట్రల్ లైటింగ్ ను ఏర్పాటు చేయగా, దానిని స్థానిక కాంగ్రెస్ నాయకులు తీసేశారు. దీనిపై స్థానిక కాంగ్రెస్ నాయకుల తీరుపై బీఆర్ఎస్ నాయకులు మండిపడుతున్నట్లు తెలుస్తుంది. ఆ లైటింగ్ స్థానంలో నూతన ఐమాక్స్ లైటింగ్ ను కాంగ్రెస్ నాయకులు ఏర్పాటు చేశారు. అయితే ప్రజల సౌకర్యం రోడ్డుకు నలువైపులా ఎల్ఈడి సిస్టంతో ఐమాక్స్ లైటింగ్ లో బాగంగా నర్సింహులపేట మండలంలోని పలు గ్రామాలలో సెంట్రల్ లైటింగ్ ను ఏర్పాటు చేయాలని నాయకులను స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ రామచందర్ నాయక్ ఆదేశించారు. అందులో భాగంగా నర్సింహులపేట మండల కేంద్రంలో మూడు ఐమాక్స్ లైటింగ్ ల ఏర్పాట్లలో భాగంగా స్థానిక నాయకులు మూడు చోట్ల వెయ్యాలని నిర్ణయించినట్లు తెలుస్తుంది. కానీ నిబంధనలకు విరుద్ధంగా పాత సెంట్రల్ లైటింగ్ ను తీసేసి కొత్త ఐమాక్స్ లైటింగ్ ను ఏర్పాటు





చేయడంపై మండల ప్రజలు, బిఆర్ఎస్ శ్రేణులు మండిపడుతున్నట్లు తెలుస్తుంది. మరియు గ్రామంలో ఉండబడిన ఊరు చివర అనగా కొమ్ములవంచ రోడ్డుకు వేయడం వల్ల ప్రజలకు ఉపయోగం లేదని, సెంట్రల్ లైటింగ్ ఊరుకు మధ్యలో భాగంలో ఉండాలని గ్రామస్తులు చర్చించుకుంటున్నారు. అంతేకాకుండా కొమ్ములవంచ రోడ్డులో వేయడం వల్ల ప్రజలకు ఉపయోగం ఏమీ లేదని, కేవలం మందుబాబులకు అండగా మారుతుందని పలువురు ఆరోపిస్తున్నారు. కొమ్ములవంచ రోడ్డులో సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేస్తామని ఓ నాయకుడు చెప్పగా.. దానికి అభ్యంతరం చెప్పిన సదర్ నాయకులు అలా వేయడం వల్ల గ్రామస్తులకు ఉపయోగమేంటని.? ప్రశ్నించినట్లు తెలుస్తుంది. అంతేకాకుండా గ్రామము నలుమూలల ఊరి మధ్యలో వెయ్యాలని మరికొంతమంది నాయకులు కార్యకర్తలు అభిప్రాయపడుతున్నారు. గ్రామం చివర అనగా కొములవంచకు వెళ్లే రోడ్డుకు వైన్స్ సమీపంలో ఒక సెంట్రల్ లైటింగ్ ను ఏర్పాటు చేయడం వల్ల ప్రజలకు ఉపయోగమేంటని పలువురు ప్రశ్నిస్తున్నారు. దానిపై గ్రామస్తులు సదర్ నాయకుని తీరుపై పలువురు నాయకులు, కార్యకర్తలు అగ్రహం వ్యక్తం చేసినట్లు సమాచారం. సెంట్రల్ లైటింగ్ ఊరు మధ్యలో ఊరికి ఉపయోగపడే విధంగా ఉండాలి కానీ, ఎవరిష్టానుసారంగా వారు చెప్తే వేయడం వల్ల ఉపయోగం ఏమీ లేదని.. మరి కొంతమంది నాయకులు భావిస్తున్నట్లు తెలుస్తుంది. ప్రధానంగా ఊరు మధ్యలో ప్రజలకు ఉపయోగపడే విధంగా సెంట్రల్ లైటింగ్ సిస్టం ను ఏర్పాటు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు. అంతేకాకుండా నిబంధనలకు విరుద్ధంగా ప్రజలకు ఉపయోగపడని విధంగా సదర్ నాయకునితో పాటు, పోరుగురు గ్రామానికి చెందిన కొంతమంది నాయకుల తీరుపై గ్రామస్తులు అగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పోరుగురు గ్రామానికి చెందిన నాయకుల పెత్తనం మండల కేంద్రంపై ఏందని.? మరికొంతమంది ప్రశ్నిస్తున్నారు. ఇలా చేస్తే పొరుగురుకి.. మనకు తేడా ఏమిటని.? పొరుగురు లీడర్ల పెత్తనం మన గ్రామం పై ఉండొద్దని.. మరి కొంతమంది నాయకులు భావిస్తున్నట్లు తెలుస్తుంది. సాధారణంగా సెంటర్ లైటింగ్ గ్రామం నడిబొడ్డున, గ్రామస్తులకు ఉపయోగపడే విధంగా ఏర్పాటు చేయాలని పలువురు గ్రామస్తులు కోరుతున్నారు.

---

# 26 వార్డుల అభివృద్దే నాకు లక్ష్యం

**- పార్టీలకు అతీతంగా నాకు ఓట్లు వేశారు - తన మన బేధం లేకుండా నిధులు కేటాయిస్తా - గతంలో కాంగ్రెస్ కార్పొరేటర్ లపై చిన్నచూపు - గడిచిన 9నెలలుగా నగరంలో ఎలాంటి కబ్జాలు లేవు - డబ్బుల పేరిట ఎవరైనా(నా వారైన ప్రలోబాలకు గురి చేస్తే నాకు చెప్పండి - గోకుల్ నగర్ సర్కల్ నుంచి కేయు రోడ్డు వరకు రూ. 1కోటి నిధులు**

**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),సెప్టెంబర్19:** గత ప్రభుత్వ హయాంలో నియోజకవర్గంలోని 26డివిజన్ లలో పార్టీల పరంగా అభివృద్ధి చేసిన దాఖలాలు ఉన్నాయని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. గురువారం హనుమకొండ 57వ డివిజన్ గాంధీ నగర్ లో రూ.40లక్షలతో అంతర్గత రోడ్ల నిర్మాణం, సైడ్ డ్రైన్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ....గడిచిన 9నెలలుగా మహా నగరంలో ఎటువంటి



కబ్జాలు లేవు అని రానున్న రోజుల్లో కబ్జాలు జరగకుండా చూస్తానని తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అన్ని డివిజన్ లను సమావుజ్జిగా అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలు చెప్పడతామని ఎమ్మెల్యే పేర్కొన్నారు.మొన్నటి వర్షాలకు నగరంలో దాదాపు ముంపు లేకుండా ఉన్నప్పటికీ అత్యవసర నిధుల క్రింద గోకుల్ నగర్ జంక్షన్ నుంచి కేయు రోడ్డు వరకు రూ.కోటి నిధులను మంజూరు చేయడం జరిగింది.ఈ నిధులతో సైడ్ డ్రైన్ పనులు ప్రారంభం జరుగుతుందని తెలిపారు.గత ప్రభుత్వ నాయకులు కార్పొరేషన్ లో 5కోట్ల నిధులు ఉంటే 50కోట్లకు కొబ్బరికాయలు కొట్టారు.కాగితలకే పనులు పరిమితం చేశారాని ఎమ్మెల్యే గారు ఏద్దేవా చేశారు.గత పాలకులు పేపర్లకే పనులను పరిమితం చేసిన పరిస్థితి ఉండేనాని ఎమ్మెల్యే గా గెలిచిన తరువాత ప్రభుత్వాన్ని మెప్పించి నిధులు తీసుకువచ్చి నాయిం నగర్ బ్రిడ్జ్ నిర్మాణం,కాళోజి కళక్షేత్ర పనులను పూర్తి చేయడం జరిగిందని అన్నారు.రానున్న నాలుగేళ్లలో మరింత అభివృద్ధి చెప్పడతనని అన్నారు.**నా పేరు చెప్పే దళారులను నమ్మొద్దు:**నేను ఎమ్మెల్యే గా గెలిచిన తరువాత చాలా మంది నా పేరు చెప్పి గాని, పార్టీ పేరు చెప్పి కానీ ఎవరైనా మోసాలకు పాల్పడితే వెంటనే నాకు తెలియజే యాలనీ సూచించారు. స్థానిక ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

---

## మహాత్మా జ్యోతిరావు పూలే బాలికల పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

**తొలి అక్షరం/హనుమకొండ ప్రతినిధి, సెప్టెంబర్ 19 :** గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 3వ డివిజన్ పరిధిలోని ఆరేపల్లి గ్రామ సమీపంలోని మహాత్మ జ్యోతిరావు పూలే బాలికల పాఠశాలను వర్ధన్నపేట ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజు ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణంలోని పరిసర ప్రాంతాలను పరిశీలించారు. డైనింగ్ హాల్, వంటగది, భోజనం చేస్తున్న విద్యార్థి విద్యార్థులతో ఫుడ్ తదితర విషయాలను విద్యార్థులను అడిగి తెలుసుకుని, వారితో కలిసి భోజనం చేసి విద్యార్థులతో ప్రత్యేకంగా మాట్లాడారు. విద్యార్థినిలకు కావలసిన మౌలిక సదుపాయాల గురించి, పాఠశాలలో ఉత్తీర్ణత శాతం పెంచేందుకు కృషి చేయాలని, విద్యార్థులకు అందిస్తున్న సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. వసతి గృహాల విద్యార్థుల ఆరోగ్యం, ఆహారం, చదువు పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అన్నారు. వసతి గృహంలో ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. డైనింగ్ హాల్, క్లాస్ రూమ్ లలో నా సొంత నిధులతో ఫ్యాన్లు, లైటింగ్ సిస్టం ఏర్పాటు చేపిస్తానని, విద్యార్థినీలకు హామీ ఇచ్చారు. విద్యార్థులకు రుచికరమైన భోజనాన్ని అందించాలని ఈ సందర్భంగా అధికారులకు సూచించారు. అనంతరం ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజ్ మాట్లాడుతూ.. జ్యోతిరావు పూలే బాలికల పాఠశాలకు అవసరమైన మౌలిక సదుపాల ఏర్పాటుకు తాను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో మాట్లాడి అవసరమైన నిధులు తీసుకొని వచ్చి అభివృద్ధి చేస్తానని అన్నారు. పిల్లలకి నాణ్యమైన విద్య తో పాటు పౌష్టిక ఆహారం అందించే విషయంలో రాజీ పడవద్దని ప్రిన్సిపల్ ను ఆదేశించారు. పాఠశాలాల అభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి పెట్టారని, పాఠశాలలో ఏమైనా సమస్యలు ఉంటే నేరుగా నాకు తెలియజేయాలి అన్నారు. అనంతరం వంటగదిని పరిశీలించి మెనూ ప్రకారం విద్యార్థులకు







భోజనాలు పెడుతున్నారా లేదా అని ఆరా తీశారు. ప్రభుత్వం నిర్దేశించిన పిల్లల ఆహార నియమాల పట్టిక (మెను) అందించాలని అన్నారు. పాఠశాల విద్యార్థినిలు క్రింద కూర్చొని తింటున్నారని, వారి కోసం నా సొంత నిధులతో తార్పాల్ బొంతలు అందిస్తానని తెలియజేశారు. విద్యార్థినిలు విద్యతో పాటు క్రీడలపై దృష్టి సారించాలని, ఈ రెండిటి పైన దృష్టి సారిస్తే జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని, దానికి ఉదాహరణ నేనేనని ఈ సందర్భంగా గుర్తు చేశారు. నా విద్యార్థి దశలో మా ఫిజికల్ డైరెక్టర్ కొమురెల్లి సార్ నేను డాక్టర్ అవుదామని వెళ్తే నన్ను ఇంటర్నేషనల్ హాకీ ప్లేయర్ గా రూపొందించి నన్ను ఇంత వారిని చేయడం చాలా కృషి చేశారని, నేను నా జీవితకాలం ఎల్లప్పుడూ వారిని ఆదర్శప్రాయంగా తీసుకుంటానని, మీరు కూడా అలాగే మీ అమ్మానాన్నలకు, ఉపాధ్యాయులకు గౌరవం ఇచ్చి మంచి నడవడికతో మెదులుకొని పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలన్నారు. విద్యార్థులు ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ చూపాలని, ఏస్ డి ఎఫ్ నిధుల ద్వారా బెడ్స్ సౌకర్యం కల్పిస్తానని, పాఠశాలలో అన్ని వసతులు సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తానన్నారు. కళాశాల ప్రాంగణం,భోజన ప్రాంగణం మొత్తం పరిశుభ్రంగా ఉండేలా చూడాలని,తద్వారా విద్యార్థులను అనారోగ్య బారిన పడకుండా చూసుకోవాలని అన్నారు. అలాగే విద్యార్థినీలకు కావలసిన ఆట వస్తువులను నా సొంత నిధులతో వెచ్చించి మీకు అందిస్తానని విద్యార్థినిలకు హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిపిసిసి లీగల్ వైస్ చైర్మన్ నిమ్మానీ శేఖర్ రావు, కార్పొరేటర్ జన్ను శీభారాణి – అనిల్ కుమార్, స్థానిక నాయకులు బుద్దె పెద్దన్న, జన్ను అరుణాకర్, 14వ డివిజన్ అధ్యక్షుడు సయ్యద్ ఇంతియాజ్, గాదే రాము, అఖిల్, సంపత్, డివిజన్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

---

## సిపిని కలిసిన నూతన క్రైమ్స్ ఏసీపీ



**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),సెప్టెంబర్19:** వరంగల్ పోలీస్ కమిషరేట్ క్రైమ్స్ నూతన ఏసీపీగా బాధ్యతలు చేపట్టిన భోజరాజు గురువారం వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝాను కలుసుకొని మొక్కను అందజేశారు.

## మరమ్మత్తుల కోసం 4 కోట్ల నిధులు కేటాయింపు



**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),సెప్టెంబర్19:** తెలంగాణ శాస్త్ర సాంకేతిక మండలి వరంగల్ రీజినల్ సైన్స్ సెంటర్ మరమ్మత్తుల కోసం 4కోట్ల నిధులు కేటాయించాలని ఇటీవల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సమీక్షా సమావేశంలో తెలిపిన క్రమంలో గురువారం వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి,జిల్లా కలెక్టర్ ప్రవీణ్య సైన్స్ సెంటర్ పరిశీలించారు.దాదాపు 4 కోట్లు నిధుల ప్రతిపాదనలతో కొండపై ఉన్న భవన సివిల్ పనులు, అడిటోరియం మరమ్మత్తులు ,సుందరికరణ పనులను, గ్రీనరి పనులను పరిశీలించారు.సాంకేతిక వైజ్ఞాన పరంగా నగరానికి తలమనికంగా ఉన్న సైన్స్ సెంటర్ ని మరింత అభివృద్ధి చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి మరిన్ని నిధులు కేటాయించేలా చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మహమ్మద్ మీలాద్ ఉన్ నబి జయంతి వేడుకలు..

**తొలి అక్షరం/వరంగల్ ప్రతినిధి: సెప్టెంబర్ 19:** వరంగల్‌లోని మండి బజార్‌లో ఇస్లాం ప్రవక్త జయంతి సందర్భంగా ముస్లిం మత పెద్దలు మీలాద్ ఉన్ నబి జయంతి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు ముఖ్య అతిథి గా పాల్గొని ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రపంచ ఏకైక ప్రవక్త మహమ్మద్ జయంతి మీలాద్ ఉన్ నబి మహమ్మద్ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం పుట్టినరోజు సందర్భంగా మహమ్మద్ అమీర్ పాషా 21 వ డివిజన్ కార్యకర్తలు పాల్గొన్నారు. మత పెద్దలు ఉబెద్ బాబా ఉర్సు కరింబాద్ పీఠధిపతి ఆధ్వర్యంలో మిలాద్ ఉల్ నబీ వేడుకలు ఘనంగా నిర్వహించారు.మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు మాట్లాడుతూ.. మత పెద్దలు ఇస్లాం ప్రవక్త బోధనలు ప్రజలు ఐక్యంగా కలిసి మెలిసి ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో మున్న భాయ్,మహమ్మద్ వసీం, మహమ్మద్ బాబా, యూత్ తదితరులు మైనారిటీ నాయకులు పాల్గొన్నారు.



# బయటకు వచ్చిన స్వయంభు వర్కింగ్ స్టిల్




టాలీవుడ్ యాక్టర్ నిఖిల్ సిద్ధార్థ నటిస్తోన్న తాజా చిత్రం స్వయంభు. నిఖిల్ తొలి పాన్ ఇండియా సినిమాగా వస్తోన్న 20లో మలయాళ బ్యూటీ సంయుక్తామీనన్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. కేజీఎఫ్ చిత్రానికి అదిరిపోయే బీజీఎం అందించిన రవిబస్రూర్ స్వయంభు చిత్రానికి మ్యూజిక్ డైరెక్టర్ అని తెలిసిందే. కాగా చాలా రోజుల తర్వాత స్వయంభు అప్‌డేట్ స్టిల్ రూపంలో బయటకు వచ్చింది. ప్రస్తుతం స్వయంభు
మ్యూజిక్ సెషన్స్ కొనసాగుతున్నాయి. రవి బస్రూర్ పాటల రికార్డింగ్ సెషన్‌లో ఉన్నాడు. సరస్వతీ పుత్ర రామజోగయ్య శాస్త్రి, డైరెక్టర్ భరత్ కృష్ణమాచారి, రవి బస్రూర్ కలిసి ఉన్న స్టిల్ ఒకటి నెట్టింట వైరల్ అవుతోంది. ఇప్పటికే కార్తికేయ ఫ్రాంఛైజీతో నార్త్‌లో మంచి ఫేం సంపాదించిన నిఖిల్‌కు రవిబస్రూర్ బాణీలు మరింత ఇమేజ్‌ను తెచ్చిపెట్టే అవకాశాలు పుష్కలంగా కనిపిస్తున్నాయంటున్నారు సినీ జనాలు. ఈ చిత్రానికి భరత్ కృష్ణమాచారి దర్శకత్వం వహిస్తున్నాడు. ఠాగూర్ మధు సమర్పణలో పిక్సెల్ స్టూడియోస్ బ్యానర్‌పై భువన్, శ్రీకర్ తెరకెక్కిస్తున్నారు. ఈ చిత్రాన్ని తెలుగు, తమిళం, హిందీ, మలయాళం, కన్నడ భాషల్లో గ్రాండ్‌గా విడుదల చేస్తున్నారు. స్వయంభులో నిఖిల్ యుద్ధ వీరుడిగా ఇదివరకెన్నడూ కనిపించని సర్‌ప్రైజింగ్ లుక్‌లో మెరువబోతున్నట్టు ఇప్పటివరు విడుదల చేసిన పోస్టర్లు చెబుతున్నాయి.

# ఆలోచించి దేవర టైటిల్ ఖరారు చేశాం

## - అసలు విషయం చెప్పిన ఎన్టీఆర్




ఎన్టీఆర్ నటించిన తాజా చిత్రం 'దేవర' కొరటాల శివ దర్శకుడు. సెప్టెంబర్ 27న ఇది ప్రేక్షకుల ముందుకురానుంది. ఈనేపథ్యంలో ఇటీవల జరిగిన ఓ ప్రెస్‌మీట్‌లో తన చిత్రానికి సంబంధించిన పలు విశేషాలను తారక్ పంచుకున్నారు. సినిమా విడుదల దగ్గరవుతున్న తరుణంలో టెన్షన్‌గా ఉందన్నారు. సినిమాపై నమ్మకంగా ఉన్నానని.. టీమ్ అంతా ఎంతో కష్టపడి వర్క్ చేశామని తెలిపారు. అనిరుధ్ మ్యూజిక్‌ను మెచ్చుకుంటూ.. తన సంగీతంతో అనిరుధ్ అదరగొడుతున్నారు. ప్రస్తుతం ఆయన శకం నడుస్తోంది. విజయం అందుకున్న కొంతకాలానికి వివిధ కారణాల వల్ల చాలామంది విఫలం అవుతారు. కానీ అనిరుధ్ అలా కాదు. ఒక సినిమాకు సంగీతం ఎంత అవసరమో అతనికి బాగా తెలుసు. అతను అద్భుతమైన వ్యక్తి. అనుకున్నవిధంగా రిజల్ట్ వచ్చేవరకూ కష్టపడుతూనే ఉంటాడు. జైలర్, విక్రమ్, మాస్టర్ చిత్రాలకు ఆయన అద్భుతమైన మ్యూజిక్ అందించాడు. ఏఆర్ రెహమాన్ స్థాయికి అనిరుధ్ వెళ్తాడు. అంతర్జాతీయ చిత్రాలకూ కంపోజ్ చేస్తాడని ఎన్టీఆర్ అన్నారు. 'ఆర్ఆర్ఆర్' మాదిరిగా, దేశవ్యాప్తంగా ప్రేక్షకులకు చేరువయ్యే టైటిల్ పెట్టాలనుకున్నామని.. ఆ విధంగా 'దేవర' ఫైనల్ చేశామని చెప్పారు. 'దేవర' అంటే దేవుడు అని అర్థం అన్నారు. హీరోయిన్‌గా జాన్వీకపూర్ ను తొలుత అనుకోలేదన్నారు. కథ రాస్తున్నప్పుడు కథానాయికగా ఎవరిని ఎంచుకోవాలనే విషయంలో మాకు ఎలాంటి ఆలోచన లేదు. అలాంటి సమయంలో కరణ్ జోహార్ ఒకసారి కాల్ చేసి.. 'జాన్వీ మంచి నటి. ఆమెను మన సినిమాలో తీసుకుంటే బాగుంటుందని చెప్పారు. ఆ తర్వాత కూడా మేము ఆమెను తీసుకోవాలని అనుకోలేదు. కానీ, జాన్వీకపూర్ ఇందులో భాగం కావాలని బలంగా కోరుకున్నారు. స్క్రిప్ట్ రైటింగ్ పూర్తయ్యే సమయానికి ఆమె టీమ్‌లోకి వచ్చారు. యాక్టింగ్, భాష విషయంలో జాన్వీ తొలుత ఎంతో కంగారుపడ్డారు. కానీ, చక్కగా యాక్ట్ చేశారు. ఆమె యాక్టింగ్‌తో షాక్‌కు గురి చేశారని ఆయన తెలిపారు. ఎన్టీఆర్ ద్విపాత్రాభినయంలో కనిపించనున్నారు. సైఫ్ అలీఖాన్ ప్రతినాయకుడిగా కనిపించనున్నారు. 'దేవర' రెండు భాగాల్లో విడుదల కానుంది. ఇప్పటికే విడుదలైన ప్రచార చిత్రాలు సినీప్రియులను ఆకట్టుకున్నాయి. సినిమాపై అంచనాలు పెంచేశాయి.



# ఉమెన్స్ ప్రొటెక్షన్ సెల్‌ని సిద్ధం చేయాలి

## మా ను కోరుతూ మంచు పోస్ట్


ఇచ్చిన మాట ప్రకారం ఉమెన్స్ ప్రొటెక్షన్ సెల్‌ని వెంటనే సిద్ధం చేయాలని మూవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్‌ను కోరుతున్నానంటూ మంచు మనోజ్ పోస్ట్ చేశారు. దానికంటూ ప్రత్యేకంగా సోషల్‌మీడియా ఖాతాలు ఏర్పాటు చేయండి. మన పరిశ్రమలోని మహిళలకు గళంగా నిలవండి. తాము ఒంటరిగా లేమని.. తమ బాధను వింటామనే విషయాన్ని ప్రతి మహిళకు తెలియజేయండి. ఈ క్లిష్ట పరిస్థితుల్లో అండగా నిలబడిన మన పరిశ్రమ పెద్దలు, సహోద్యోగులకు నా మద్దతు తెలియజేస్తున్నా. న్యాయం, గౌరవం అనేది మాటల్లో మాత్రమే కాకుండా చేతల్లోనూ చూపించే విధమైన సమాజాన్ని నిర్మిద్దాం. కుమార్తె, సోదరి, తల్లి.. ఇలా ప్రతి మహిళ కోసం ఈ పోరాటం. వారికి అన్యాయం జరగకుండా చూద్దాం' అని మనోజ్ కోరారుడ్యాన్స్ కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్ లైంగిక వేధింపుల ఆరోపణలు ఎదుర్కొంటున్న విషయం తెలిసిందే. దీనిని ఉద్దేశించి తాజాగా నటుడు మంచు మనోజ్ ఎక్స్ (ట్విటర్)లో పోస్ట్ పెట్టారు. 'జానీ మాస్టర్.. కెరీర్ పరంగా ఈ స్థాయికి వచ్చేందుకు మీరు ఎంతలా శ్రమించారో అందరికీ తెలుసు. కానీ, ఈరోజు మీపై ఇలాంటి తీవ్ర ఆరోపణలు రావడం చూస్తుంటే నా హృదయం ముక్కలవుతోంది. నిజం ఎప్పటికైనా బయటపడుతుంది. ఎవరిది తప్పు, ఎవరిది ఒప్పు అనేది చట్టం నిర్ణయిస్తుంది. ఒక మహిళ తన స్వరాన్ని వినిపించినప్పుడు పారిపోవడం అనేది సమాజానికి, రానున్న తరాలకు ఒక ప్రమాదకరమైన సందేశాన్ని ఇస్తుంది. ఈ కేసు విషయంలో త్వరితగతిన స్పందించి చర్యలు తీసుకున్న హైదరాబాద్ సిటీ పోలీస్, బెంగళూరు నగర పోలీస్‌లకు నా అభినందనలు. చట్టానికి ఎవరూ అతీతులు కాదని ఇది తెలియజేస్తుంది. జానీ మాస్టర్.. నిజాన్ని ఎదుర్కొండి. మీరు ఏ తప్పు చేయకపోతే పోరాటం చేయండి. మీరు దోషి అయితే.. దానిని అంగీకరించండని హితవు పలికారు.






# నవంబర్ 14కు లాక్ చేసిన కంగువా

తమిళ హీరో సూర్య కీలక పాత్ర పోషిస్తున్న చిత్రం 'కంగువా'శివ దర్శకుడు. స్టూడియోగ్రీన్ పతాకంపై కె.ఈ జ్ఞానవేల్ రాజా నిర్మిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన ఈ చిత్రం ట్రైలర్ విశేషంగా ఆకట్టుకుంది. అక్టోబర్ 10న విడుదల కావాల్సిన ఈ చిత్రం కొన్ని కారణాల వల్ల వాయిదా పడిన సంగతి తెలిసిందే. తాజాగా ఈ చిత్రం కొత్త రిలీజ్ డేట్‌ను చిత్రబృందం గురువారం ఉదయం ప్రకటించింది. నవంబర్ 14న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయనున్నట్లు తెలిపింది. దీంతో సినీ ప్రియులు, సూర్య అభిమానులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. పీరియాడికల్ యాక్షన్ డ్రామాగా ఈ సినిమా తెరకెక్కుతోంది. ఇందులో సూర్య మూడు భిన్నమైన లుక్స్‌లో కనిపిస్తారు. దిశాపటానీ కథానాయిక. బాబీ దేవోల్ ప్రతినాయక ఛాయలున్న పాత్రలో కనిపిస్తారు. ఓ కొత్త కాన్సెప్ట్‌తో పది భాషల్లో ఈ చిత్రం విడుదల కానుంది. అంతర్జాతీయ భాషల్లోనూ విడుదల చేయడానికి మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు. అయితే అక్టోబర్ 10న ఈ సినిమాను విడుదల చేయాలని మేకర్స్ భావించారు. అయితే అదే రోజున రజనీకాంత్ నటించిన 'వేట్టయాన్' రిలీజ్ ఉండటంతో తమ చిత్రాన్ని వాయిదా వేస్తున్నామని ఇటీవల ఓ కార్యక్రమంలో సూర్య పరోక్షంగా తెలిపారు.'తమిళ చిత్ర పరిశ్రమ నుంచి ఒక ప్రత్యేకమైన చిత్రాన్ని ప్రేక్షకులకు అందించేందుకు దాదాపు
రెండున్నరేళ్ల పాటు సుమారు 1000 మందికి పైగా 'కంగువా' కోసం కష్టపడ్డాం. దర్శకుడుతోపాటు యూనిట్‌లోని ప్రతి ఒక్కరూ క్లిష్టమైన వాతావరణ పరిస్థితులను ఎదుర్కొని పనిచేశాం. కష్టపడి పని చేస్తే దాని ఫలితం ఎక్కడికీ పోదని నేను గట్టిగా నమ్ముతా. మా సినిమా ఎప్పుడు విడుదలైనా మీరు తప్పకుండా అభిమానం, ప్రేమ చూపిస్తారనే నమ్మకం ఉంది. అక్టోబర్ 10న రజనీకాంత్ నటించిన 'వే÷-టటైయాన్' రిలీజ్ అవుతుంది. ఆయన సీనియర్ ఆర్టిస్ట్. నేను పుట్టే సమయానికే ఆయన యాక్టింగ్‌లోకి వచ్చారు. కాబట్టి ఆయన చిత్రమే ముందు వస్తే బాగుంటుందనేది నా అభిప్రాయం' అని ఇటీవల చెన్నైలో జరిగిన ఓ కార్యక్రమంలో సూర్య తెలిపారు.



# మరిన్ని చిక్కుల్లో కంగనా రనౌత్

సిక్కుల ప్రతిష్ఠ దిగజార్చే ప్రయత్నం చేశారంటూ చండీగఢ్ లోని జిల్లా కోర్టులో పిటిషన్ తాను సొంతంగా తెరకెక్కించిన వివాదాస్పద చిత్రం 'ఎమర్జెన్సీ'తో బాలీవుడ్ ఫైర్ బ్రాండ్, బీజేపీ ఎంపీ కంగనా రనౌత్ చిక్కుల్లో పడింది. తాజాగా ఆమెకు ఇబ్బందులు మరింత ఎక్కువయ్యాయి. చండీగఢ్ లోని ఓ జిల్లా కోర్టు కంగనకు నోటీసులు జారీ చేసింది. జిల్లా బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు, న్యాయవాది రవీందర్ సింగ్ బస్సి ఆమెపై కోర్టులో పిటిషన్ వేశారు. 'ఎమర్జెన్సీ' సినిమాలో సిక్కుల ప్రతిష్ఠను దిగజార్చే ప్రయత్నం కంగన చేసిందని తన పిటిషన్ లో రవీందర్ సింగ్ ఆరోపించారు. సిక్కులను కించపరిచేలా చూపించడమే కాకుండా, సిక్కు సామాజికవర్గంపై పలు అసత్య ఆరోపణలు చేశారని... ఆమెపై కేసు నమోదు చేయాలని పోలీసులకు ఆదేశాలు ఇవ్వాలని కోరారు. ఈ నేపథ్యంలో కంగనకు కోర్టు నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణను డిసెంబర్ 5వ తేదీకి వాయిదా వేసింది. దివంగత ప్రధాని ఇందిరాగాంధీ జీవితం, ఎమర్జెన్సీ ఆధారంగా ఈ చిత్రం తెరకెక్కింది. ఈ చిత్రానికి కంగన దర్శకత్వం వహించారు. వాస్తవానికి సెప్టెంబర్ 6న ఈ చిత్రం విడుదల కావాల్సి ఉంది. ఇప్పటికే సినిమా ట్రైలర్ కూడా విడుదలయింది. అయితే, ఈ చిత్రాన్ని నిషేధించాలని కోరుతూ హర్యానా హైకోర్టులో పిటిషన్ దాఖలయింది. వివాదాస్పద సన్నివేశాలను తొలగించిన తర్వాతే సినిమాను విడుదల చేయాలని పిటిషన్ లో కోరారు. ఈ సినిమాకు ఇంకా సెన్సార్ సర్టిఫికెట్ రాకపోవడంతో... విడుదలను వాయిదా వేశారు. సెన్సార్ క్లియరెన్స్ వచ్చిన తర్వాత కొత్త విడుదల తేదీని మేకర్స్ ప్రకటించనున్నారు.